


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 196, పేజీలు - 08

ఆదివారం, డిసెంబర్ 28, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




# ఈ వసతులన్నీ కల్పించండి



## - జర్నలిస్టు సంఘాల (జేఏసీ) ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్ళు పై బడిన వారందరికీ పెన్షన్ పథకం, ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని, సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో 'మహా జాతర' నిర్వహించాలని, ఆ కార్యక్రమానికిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి, జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలుబమ్మలం కాదంటూ.. సభ ఘనంగా నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48 సంఘాలు పాల్గన్నాయి. ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని, జివో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షోపన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ గత పాతేకేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయని, సాంకేతికంగా అభివఅద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఏర్పాటులి కేబుల్ టీవీ, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని, గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని, ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్ధాంతాలకు వెంటనే ఆపు చేయాలని, సమస్యని సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశ వాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏం చేయలేక, ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం, కె.కరుణాకర్, వెంకటరత్నం, కోలా శ్రీనివాస్,కన్నూరి రాజు, పడాల వంశీ, ఖమ్మంపాటి సాయి చందర్ గౌడ్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి, బి.రమేష్ కుమార్, ఎం. శ్రావణ్ కుమార్, బందేల రాజశేఖర్, కొండా శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, ఏఐడబ్ల్యూజెఎ ప్రతినిధులు సిహెచ్.వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రాజు నరసింహ, డివిఐన్. ప్రసాద్, టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజనర్సింహా, సి. హెచ్.శ్రీధర్, ఎం.పురుషోత్తం, డా.కే.అంజిరెడ్డి, పి.సుధాకర్ గౌడ్, వి.నరేష్, పి.అశోక్ గౌడ్, నీలం బాలరాజ్, కే.రవీందర్ గౌడ్, సత్యం రాంపల్లి, వెంకట యోగి రఘురాం, మహేష్ కుమార్, సంతోష్ కుమార్, బి.ఎన్.చారి, రాజు, రియాజ్, ఎం.డి.కరీం,సవర్కేర్ శ్రీధర్, మెడిశెట్టి వెంకటేశ్వర్, ఎస్.శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్, జె.బాలకృష్ణ, నరేష్ బుచ్చి రెడ్డి, ఎస్.శివప్రసాద్ గౌడ్,లక్కుద్దీన్, శోభన్ బాబు, వేణుగోపాల్ , ఆర్.వి.ఎల్.ఎన్.ప్రసాద్, దారం జగన్నాథం రెడ్డి, నంబి పర్వతాలు, సి.హెచ్.శ్రీనివాస్, రవికాంతి శ్రీనివాస్, కె.బాబురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు, తదితర పాత్రికేయులు పాల్గన్నారు.

### జేఏసీ కమిటీలో టిజేఎస్ఎస్












జర్నలిస్టుల ఐక్య కార్యాచరణ కమిటీలో తెలంగాణ రాష్ట్ర జర్న లిస్టుల సంక్షేమ సంఘం (టిజేఎ స్ఎస్) నుంచి అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరరావు, మహిళల విభాగంలో మమత రెడ్డి, భైసా సంగీత, సోషల్ మీడియా ఇంఛార్జ్ బాపట్ల కృష్ణ మోహన్ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ హర్షం వ్యక్తంచేశారు.

### జేఏసీ కమిటీ సభ్యులు

**కన్వీనర్లుగా..** కే.కోటేశ్వర్ రావు, మామిడి సోమయ్య, అనంచిన్ని వెంకటేశ్వరరావు, పులిపలుపుల ఆనందం, రావికంటి శ్రీనివాస్, మమతా రెడ్డి, భైసా సంగీత.

**కోకన్వీనర్లుగా** శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి, సత్యం గౌడ్, లాయఖుద్దీన్, పురుషోత్తం , చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ, డి.ఎల.ప్రసాద్ లతో పాటు పలువురు కో ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సందర్భంగా ఏర్పడింది.



# పంచాయతీలు ఇచ్చిన జోష్

## - మున్సిపల్ ఎన్నికలకు రేవంత్ సిద్ధం

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇటీవల పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన జోష్ తో ఉన్న అధికార కాంగ్రెస్ తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు పావులు కదుపుతోంది. ఫిబ్రవరి రెండో వారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలను పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. దీనికోసం జనవరి మూడో వారం నాటికి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని భావిస్తున్న ప్రభుత్వం, ఇప్పటికే ఎన్నికల కమిషన్ కు సంకేతాలు పంపింది.

### - మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికలకు రెడీ

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 120 మునిసిపాలిటీలు, 9 కార్పొరేషన్ల గడువు ఈ ఏడాది జనవరి నెలలోనే ముగిసింది .ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి మరోవైపు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్ ల గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో ముగుస్తుంది. ఈ క్రమంలో గడువు తీరిన, గడువు తీరనున్న అన్ని స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

### - ఈ మున్సిపాలిటీలు, కార్పోరేషన్ లలో ఎన్నికలు

హైదరాబాద్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన సర్కార్, ఈ క్రమంలోనే ఓఆర్ఆర్ పరిధిలోని 27 మునిసిపాలిటీలను

2లో..

## 2017 డ్రగ్స్ కేసును

# మళ్లీ బయటకు తీయాలి

## - బండి సంజయ్ సంచలన డిమాండ్

- నూతన సంవత్సరం, పండుగ సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్న
- డ్రగ్స్ నిర్మూలనకు అకుల్ సబర్వాల్ వంటి అధికారి అవసరమన్న బండి సంజయ్
- 2017 కేసు నాటి ఆధారాలను సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం రేగుతోంది. తాజాగా హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు అమన్ ప్రీత్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లుగా పోలీసులు తేల్చడంతో ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. అప్పట్లో ఐపీఎస్ అధికారి ఆకున్ సబర్వాల్ నేతృత్వంలో జరిగిన దర్యాప్తు ఏమైంది.? సేకరించిన కీలక ఆధారాలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నిస్తూ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. పోలీసు

2లో..

## జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' నిరసనలు

### - ఉపాధి హామీ పేదల పని హక్కు అని ఉద్ఘాటన




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ కేవలం పథకం కాదని, పేదల పని హక్కు అని ఆయన పేర్కొన్నారు.సంబంధిత మంత్రులను సంప్రదించకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంతగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందని విమర్శించారు. నరేంద్ర మోదీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందని

2లో..

## జిల్లాల పునర్విభజనపై

# ప్రజాభిప్రాయాలకు పెద్దపీట

- జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష - అభ్యంతరాలు, సూచనల స్వీకరణ తర్వాత స్వల్ప మార్పులు
- గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలపాలని నిర్ణయం - డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ జారీకి సీఎం ఆదేశం
- పలు జిల్లాలు, డివిజన్ల సరిహద్దుల్లో కీలక మార్పులు చేర్పులు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా చేపట్టిన జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో మంత్రులు,ఉన్నతాధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ అంశంపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత నెల 27న విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌పై ప్రజల నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ సమీక్ష జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల సరిహద్దులు, కొత్త డివిజన్లు, మండలాల ఏర్పాటుపై ప్రభుత్వానికి మొత్తం 927 అభ్యంతరాలు,



వినతులు అందాయి. ప్రభుత్వం నిర్దేశించిన గడువు నేటితో ముగియడంతో, అందిన ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. భౌగోళిక పరిస్థితులు, ప్రజల సౌకర్యం, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యంతరాలను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పునర్విభజన ప్రక్రియ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే. గతంలో జరిగిన విభజనలో కొన్ని

2లో..

## హైదరాబాద్‌లో

# 15 శాతం తగ్గిన నేరాలు

## - మహిళలు, చిన్నారులపై పెరిగిన అఘాయిత్యాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నేర నివేదికను సీపీ సజ్జనార్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నగరంలో నేరాల గణాంకాలను వివరిస్తూ, గతంతో పోలిస్తే హైదరాబాద్‌లో క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందన్నారు. హైదరాబాద్‌లో క్రైమ్ రేట్ పెరిగిందంటూ వస్తున్న విమర్శలపై ఆయన స్పందిస్తూ, కేవలం ఒకట్రెండు సెన్సేషనల్ కేసులను దృష్టిలో ఉంచుకుని నేరాలు పెరిగాయని భావించడం సరికాదని సూచించారు.


### హైదరాబాద్‌లో 15 శాతం తగ్గిన నేరాలు

హైదరాబాద్ సిటీలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపులోనే ఉన్నాయని, గత ఏడాది కంటే ఈ ఏడాది నేరాల శాతం 15

2లో..

# ఐఏఎస్ అవ్వమన్నా ప్రజాసేవకే ప్రాధాన్యతనిచ్చా

**- నారా భువనేశ్వరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడిన సీఎం**
**- ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో పాల్గొన్న చంద్రబాబు దంపతులు**
**- విలువలతో కూడిన విద్యతోనే సమాజంలో గుర్తింపు సాధ్యమని హితవు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తనను చాలామంది ఐఏఎస్ అధికారి కావాలని సూచించారని, కానీ తాను ప్రజాసేవకే ప్రాధాన్యతనిచ్చి రాజకీయాల వైపు అడుగులు వేశానని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. యూనివర్సిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచానని, అనతికాలంలోనే మంత్రిగా, ఆ తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు నాలుగోసారి సీఎంగా సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. హైదరాబాద్ గండిపేటలోని ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిపై ఆయన ప్రశంసలు కురిపించారు. తాను రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్న సమయంలో, అయిష్టంగానే హెరిటేజ్ బాధ్యతలు స్వీకరించిన భువనేశ్వరి, తన పట్టుదలతో ఆ సంస్థను అద్భుతంగా అభివృద్ధి చేశారని కొనియాడారు.
"నేను ఇప్పటికీ కాగితం చూసి ప్రసంగిస్తుంటే, భువనేశ్వరి ట్యాబ్ చూసి మాట్లాడుతున్నారు. నేను టెక్నాలజీ గురించి చెబుతుంటాను, ఆమె టెక్నాలజీని ఆచరణలో పెట్టి వినియోగిస్తున్నారు. మామగారు ఎన్టీఆర్ మాదిరిగానే భువనేశ్వరికి పట్టుదల, మొండితనం ఉన్నాయి. ఏదైనా పని మొదలుపెడితే పూర్తిచేసే వరకు వదలరు" అని అన్నారు. భార్యగా, తల్లిగా, వ్యాపారవేత్తగా, ట్రస్టీగా బహుముఖ పాత్రలను సమర్థవంతంగా పోషిస్తున్నారని అభినందించారు. హెరిటేజ్ సంస్థను అద్భుతంగా నడిపిస్తున్నందుకు లండన్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' సంస్థ భువనేశ్వరికి గోల్డెన్ పీకాక్ అవార్డుతో పాటు వ్యక్తిగత పురస్కారాన్ని కూడా అందించిందని గుర్తు చేశారు.
అంతకుముందు, గండిపేట ప్రాంగణానికి విచ్చేసిన చంద్రబాబు దంపతులకు ఎన్టీఆర్ విద్యా సంస్థల విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. ప్రాంగణంలో కలియతిరుగుతూ పాత స్మృతులను నెమరువేసుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, చదువు ఎంత ముఖ్యమో, విలువలు అంతకంటే ముఖ్యమని విద్యార్థులకు హితవు పలికారు. "లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి సారించాలి. విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చు, అప్పుడు సంపద దానంతట అదే వస్తుంది" అని అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన కార్యకర్తల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నామని తెలిపారు.

# తెలంగాణలో మార్పు మొదలైంది

## - ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఇప్పటికే మార్పు మొదలైందని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు పథకాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేశారని, గత రెండేళ్లలో రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు. మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమం కార్యక్రమానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు.

### 11 సార్లు రైతు బంధు జమ చేశాం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో రైతన్నలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 11 సార్లు రైతుబంధు నిధులను, సుమారు 72 వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని ఆయన గుర్తు చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దేవుళ్ల పైన, సోనియా గాంధీ వంటి నాయకుల పైన ఒట్లు పెట్టి ప్రజలను వంచించిందని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ రాజకీయంగా మళ్ళీ యాక్టివ్ అవ్వగానే అధికార పార్టీ నేతలు వణికిపోతున్నారని, ఒక ప్రెస్ మీట్‌కే ప్రభుత్వం భయపడుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి భాషను ప్రస్తావిస్తూ, తెలంగాణ తెచ్చిన నాయకుడిపై అడ్డగోలుగా మాట్లాడటం సరికాదని హితవు కేటీఆర్ పలికారు. తనకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషలతో పాటు అవసరమైతే గిరిజన భాష నేర్చుకుని మరీ బదులిచ్చే శక్తి ఉందని, కేవలం ముఖ్యమంత్రి పదవికి ఇచ్చే గౌరవంతోనే ఓపిక పడుతున్నామని స్పష్టం చేశారు. తన విద్యాభ్యాసం గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి, భీమవరం నుంచి అల్లుడిని తెచ్చుకున్నప్పుడు అది తప్పు కాదా అని ప్రశ్నించారు. తాము సంస్కారంతో మెలుగుతున్నామని, అందుకే రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యుల గురించి మాట్లాడటం లేదని పేర్కొన్నారు.

### పాలన చేతగాక రోజుకో డ్రామా..

ప్రస్తుత ప్రభుత్వం పాలనను గాలికొదిలేసి స్కామ్‌లు, కమిషన్లు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలతో కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. బంగారు పళ్లెం లాంటి రాష్ట్రాన్ని అప్పగిస్తే, దానిని నడపడం చేతకాక రోజుకో డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. ఫార్ములా-ఈ వంటి కేసుల పేరుతో కాలం వెళ్లదీయడం ఆపి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రికి సూచించారు. ఇప్పటికైనా మోసపూరిత రాజకీయాలు స్వస్తి పలికి ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి వంటి పెద్ద నాయకులు అధికార పార్టీ ప్రలోభాలకు లోనై పార్టీ వీడినా, గ్రామాల్లోని సామాన్య కార్యకర్తలు ధైర్యంగా నిలబడి కొట్లాడి గెలిచారని కొనియాడారు. గెలిచిన సర్పంచులపై కాంగ్రెస్ ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని, అయితే గ్రామ పంచాయతీలకు ఉన్న రాజ్యాంగబద్ధమైన అధికారాలను గుర్తించి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కేంద్ర నిధుల్లో 75 శాతం నేరుగా పంచాయతీలకే వస్తాయని, గ్రామానికి సర్పంచ్ కూడా ముఖ్యమంత్రి లాంటివారేనని ఆయన గుర్తు చేశారు.

### బీఆర్ఎస్ సర్పంచులను కాపాడేందుకు లీగల్ సెల్ ఏర్పాటు

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని, తెలంగాణ గ్రామాలకు జాతీయ స్థాయిలో అనేక అవార్డులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ వేధింపుల నుంచి సర్పంచులను కాపాడటానికి ప్రతి జిల్లాలో 'లీగల్ సెల్' ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. లగచర్లలో గిరిజనులపై జరిగిన అరాచకాలపై తాము చేసిన పోరాటం వల్లే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని చెప్పారు. రానున్న మున్సిపల్, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో గెలిచి, భవిష్యత్తులో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్ రావు, జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ మరియు మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యా నాయక్, హరిప్రియ నాయక్ వంటి ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట పాత్రికేయుల నిరసన

మంచిర్యాల, : మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట శనివారం పాత్రికేయులు జీవో నెంబర్ 252 కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులను వేరుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, నూతన జీవోలోని నిబంధనల వల్ల అర్హులైన అనేక మంది జర్నలిస్టులు నష్టపోతారని వారు ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాలోని పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# గత ఏడాదితో పోలిస్తే తగ్గిన నేరాలు



బెల్లంపల్లి, : గత ఏడాదితో పోలిస్తే 2025లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రధాన నేరాలు తగ్గాయని రామగుండం సీపీ అంబర్ కిషోర్ వెల్లడించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దోపిడీలు, అత్యాచారాలు, హత్యలు, అల్లర్లు, గృహాల్లో చోరీలు, మోసం, హత్యాయత్నం వంటి నేరాలు గణనీయంగా తగ్గినట్లు తెలిపారు. అధిక నిఘా చర్యలు, నివారణాత్మక పోలిసింగ్, వివిధ శాఖల మధ్య సమన్వయం ద్వారా ఇది సాధ్యమైందని ఆయన వివరించారు.

## రెబ్బేన దుర్గాదేవి ఆలయం వద్ద

# బోరింగ్ రిపేర్ పనులు

ఆసిఫాబాద్, : రెబ్బేన మండల కేంద్రంలోని దుర్గాదేవి ఆలయం సమీపంలో బోరింగ్ రిపేర్ పనులు చేపట్టారు. భక్తులు మరియు స్థానిక ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ పనులు నిర్వహించినట్లు సర్పంచ్ దుర్గం భరద్వాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గం భరద్వాజ్, ఉప సర్పంచ్ పులకండం వరలక్ష్మి, వార్డు సభ్యులు గోడిసేల భార్గవ్, మద్దెల వరకృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై కవిత విమర్శలు

**- ప్రభుత్వం మారినా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని విమర్శ**
**- అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలన్న కవిత**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా డిండి ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా సర్వేలే జరుగుతున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 'జనం బాట' కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని ఆరోపించారు. మెడికల్ కళాశాల కోసం 40 ఎకరాల భూమిని దళితుల నుంచి బలవంతంగా లాక్కున్నారని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని ఆమె అన్నారు. దుందుభి నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటీపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా అందాలని ఆమె అభిప్రాయపడ్డారు. తాను సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టును పరుగులు పెట్టించారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించారు. కాగా, కవిత తన పర్యటనలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికుల సమ్మెకు

# బిఆర్ఎస్ నేతల మద్దతు

సిర్పూర్,: న్యాయమైన డిమాండ్ల కోసం గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు %దీ=హా% పార్టీ సిర్పూర్ నియోజకవర్గ నాయకులు శనివారం మద్దతు ప్రకటించారు. ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం, ఈఎస్ఐ, పిఎఫ్ కట్టింపులు సక్రమంగా జరగకపోవడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. %దీ=హా% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ కన్వీనర్ ఎల్. శ్యామ్ రావు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని నేతలు డిమాండ్ చేశారు.

# పంచాయతీలు ఇచ్చిన జోష్

జిహెచ్ఎంసి లో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది, ఇక ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో జిహెచ్ఎంసి తో పాటు మొత్తం 8 మున్సిపల్ కార్పొరేషన్లు, 125 మునిసిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే గడువు ఉన్న కొన్నిచోట్ల ప్రస్తుతానికి మినహాయింపు ఇచ్చే అవకాశం కూడా ఉన్నట్టు తెలుస్తోంది.

### - క్షేత్ర స్థాయిలో బలం నిరూపించుకునే ప్లాన్ లో కాంగ్రెస్

ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల విభజన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ కూడా వేగవంతం కానుంది. పంచాయతీ ఎన్నికలలో ప్రజల తీర్పుతో, మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో కూడా విజయ కేతనాన్ని ఎగురవేయాలని, క్షేత్రస్థాయిలో తమ బలాన్ని నిరూపించుకోవాలని ఆలోచనలో కాంగ్రెస్ సర్కారు ఉంది.

### - అక్కడ భారీ నిధులు.. చకచకా పనులు

మరోవైపు ఎన్నికలను నిర్వహించాల్సిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం భారీగా నిధులను మంజూరు చేసి పనులను పరుగులు పెట్టిస్తోంది కాంగ్రెస్ సర్కార్. మున్సిపల్ పోరుకు సిద్ధమవుతున్న క్రమంలోనే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.

# 2017 డ్రగ్స్ కేసును మళ్లీ బయటకు తీయాలి

అధికారి అకున్ సభర్వాల్ బృందం నిందితులను విచారించినప్పుడు, వారు డ్రగ్ డీలర్లను మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యులతో సంబంధం ఉందని వాంగ్మూలాలు ఇచ్చారని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు తమతో డ్రగ్స్ తీసుకున్నారని వారు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ప్రకటనలను ఆడియో, వీడియో ఆధారాలతో పాటు అధికారికంగా రికార్డ్ చేశారని ఆయన తెలిపారు. ఈ వాస్తవాలు బయటపడితే రాజకీయ పరిణామాలు తలెత్తుతాయనే భయంతో, కెసిఆర్ అకస్మాత్తుగా అకున్ సభర్వాల్‌ను అక్కడి నుంచి బదిలీ చేసి కేసును నీరుగార్చారన్నారు. ఆడియో రికార్డింగ్‌లు, వీడియో ఫుటేజ్‌లు, లిఖితపూర్వక ప్రకటనలతో సహా సేకరించిన అన్ని ఆధారాలను, తరువాత ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్ అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. ఆ ఆధారాలు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి? దానిని తదుపరి దర్యాప్తు బృందానికి ఎందుకు అప్పగించలేదు? దానిని కోర్టు ముందు ఎందుకు హాజరుపరచలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. సోమేశ్ కుమార్‌ను వెంటనే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజం బయటపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలు, నూతన సంవత్సర వేడుకల సమయంలో మాత్రమే డ్రగ్స్‌పై వ్యవహరిస్తుందా? మాదకద్రవ్యాలపై తీవ్రమైన, నిరంతర పోరాటం ఇలాగే ఉంటుందా.? ఈగల్ బృందానికి దర్యాప్తు చేయడానికి సరైన అధికారం ఉందా.? సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది డబ్బు కోసం మాదకద్రవ్యాల వ్యాపారులతో రాజీ పడ్డారని నాకు విశ్వసనీయ సమాచారం ఉంది. ఈ మోసాలకు ఎవరు జవాబుదారీ చెప్పాలన్నారు. ఇటీవలి ఈగల్ దాడులలో, పదే పదే మాదకద్రవ్యాల కొనుగోలుదారులను ఎందుకు చర్యలు తీసుకోలేదు? రాష్ట్ర ప్రభుత్వం నిజంగా మాదకద్రవ్యాలను నిర్మూలించాలనుకుంటే, అకున్ సభర్వాల్ వంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును పునరుద్ధరించాలి, కేసును దాని తార్కిక ముగింపుకు తీసుకెళ్లాలన్నారు. టోకెన్ కేసులు, అప్పుడప్పుడు జరిగే కఠిన చర్యలు తెలంగాణలో మాదకద్రవ్యాలను నిర్మూలించవచ్చన్నారు. బండి సంజయ్ అప్పటి కేసును తెరపైకి తీసుకు రావడం హాట్ టాపిక్ గా మారింది.

## జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా

# బచావో అభియాన్' నిరసనలు

ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నాయకులకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పథకమని, దీనిని ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ఇప్పుడు గ్రామీణ పేదలకు కూడా ఉపాధి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఏళ్ళుగా పేదలకు ఆర్థిక భరోసాను ఇచ్చిన, అన్నం పెట్టిన ఈ పథకాన్ని రద్దు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

## జిల్లాల పునర్విభజనపై

# ప్రజాభిప్రాయాలకు పెద్దపీట

చోట్ల ప్రజలకు జిల్లా కేంద్రాలు దూరం కావడం, మరికొన్ని చోట్ల భౌగోళిక వైరుధ్యాలు ఉండటంతో, ప్రస్తుత ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తోంది. కొత్తగా ఏర్పాటు కాబోయే డివిజన్లు, మండలాల వల్ల అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం అనంతరం, అభ్యంతరాల పరిశీలన పూర్తి చేసి డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 1 నుండి కొత్తగా ఏర్పాటైన జిల్లాలు లేదా డివిజన్లు పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పునర్విభజన కేవలం కాగితాల మీద మార్పు కాదని, ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తుది నోటిఫికేషన్ వెలువడే వరకు ఎక్కడా ఎటువంటి పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను కోరారు. గతంలో విడుదల చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌లోని పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కొన్ని మండలాలను ఒక డివిజన్ నుండి మరొక డివిజన్‌కు, మరికొన్నింటిని ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు మార్చారు. జిల్లా కేంద్రం చాలా దూరంగా ఉన్న మండలాలను, ప్రజల కోరిక మేరకు దగ్గరగా ఉన్న జిల్లా కేంద్రానికి అనుసంధానించేలా సరిహద్దులను సవరించారు. నెల్లూరు, గూడులు సహా పలు చోట్ల నుంచి వచ్చిన అభ్యంతరాలను ప్రజాభిప్రాయానికి తగ్గట్లుగా మార్చినట్లుగా తెలుస్తోంది. తుది నోటిఫికేషన్ తర్వాత పూర్తి వివరాలు తెలియనున్నాయి.

# హైదరాబాద్‌లో 15 శాతం తగ్గిన నేరాలు

శాతం తగ్గిందని ఆయన వివరించారు. కమిషనరేట్ వ్యాప్తంగా నమోదైన మొత్తం కేసుల సంఖ్యలో కూడా 14 శాతం మేర తగ్గుదల నమోదైనట్లు వెల్లడించారు. మొత్తం మీద ఈ ఏడాది 19,831 కేసులు నమోదు కాగా, న్యాయస్థానాల్లో 4,463 మందికి శిక్షలు ఖరారు అయ్యాయి.

### మహిళలు, చిన్న పిల్లలపై పెరిగిన నేరాలు

మహిళలు, పిల్లల భద్రతకు సంబంధించి మిశ్రమ ఫలితాలు కనిపిస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే మహిళలపై నేరాల సంఖ్య 6 శాతం పెరగగా, చిన్న పిల్లలపై నేరాలు, పోక్సో కేసులు ఏకంగా 27 శాతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం శ్రమిస్తున్నాయని, ఈ ఏడాది 1,114 కేసులు నమోదు చేసి 3,817 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని సీపీ సజ్జనార్ తెలిపారు. అలాగే భరోసా సెంటర్ ద్వారా 85 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మరోవైపు హత్యలు, అత్యాచారాలు, కిడ్నాపింగ్ వంటి తీవ్రమైన నేరాలు తగ్గుముఖం పట్టాయి. ఈ ఏడాది 69 హత్య కేసులు, 405 అత్యాచార కేసులు, 166 కిడ్నాపింగ్ కేసులు నమోదయ్యాయి. అలాగే చీటింగ్ కేసులు 4,536 గా నమోదయ్యాయి.

### 8 శాతం తగ్గిన సైబర్ క్రైమ్ నేరాలు

సాంకేతిక నేరాల విషయానికి వస్తే, సైబర్ క్రైమ్ కేసులు గత ఏడాదితో పోలిస్తే 8 శాతం తగ్గాయి. మొత్తం 2,286 సైబర్ నేరాలు నమోదు కాగా, ఇందులో ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు (740), ఓటీపీ మోసాలు (458) ప్రధానంగా ఉన్నాయి. వీటితో పాటు జాబ్ మోసాలు, మ్యాట్రిమోనీ మోసాలు, వాట్సాప్ డీపీ మోసాలు కూడా నమోదయ్యాయి. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా అందిన 26,379 ఫిర్యాదుల మేరకు సుమారు 319 కోట్ల రూపాయల నష్టం జరగగా, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి 54 కోట్ల రూపాయలను హోల్డ్ చేశారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని, అందుకే కేసుల సంఖ్య కూడా పెరిగిందని సజ్జనార్ వివరించారు. ఈ ఏడాది 368 డ్రగ్స్ కేసులు నమోదు చేసి 2,690 మంది నిందితులను అరెస్ట్ చేశారు.

### తగ్గిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. గత ఏడాదితో పోలిస్తే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 49,732 కు తగ్గిపోగా, 52,803 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే మైనర్ డ్రైవింగ్ కేసులు భారీగా పెరిగి 7,808 గా నమోదయ్యాయి. అలాగే డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ వాడిన వారిపై 1,26,140 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది జరిగిన 2,679 రోడ్డు ప్రమాదాల్లో 294 మంది ప్రాణాలు కోల్పోగా, 2,950 మంది గాయపడ్డారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో 105 మంది పాదాచారులు మృతి చెందడం విచారకరమన్నారు. ఇక సామాజిక బాధ్యతలో భాగంగా ఆపరేషన్ స్మైల్ కింద 896 మందిని, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో 1,247 మంది పిల్లలను పోలీసులు రక్షించి సురక్షిత ప్రాంతాలకు, తల్లిదండ్రుల చెంతకు చేర్చారు.

# రాజీనామా చేసింది రాజాసింగే

## - వస్తానంటోంది రాజాసింగే



### - కానీ బీజేపీకేం అవసరం.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో అత్యంత వివాదాస్పద, ఫైర్ బ్రాండ్ నాయకుడిగా గుర్తింపు పొందిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రస్తుతం రాజకీయంగా ఒంటరి పయనం చేస్తున్నారు. గతంలో బీజేపీకి చేసిన రాజీనామా ఆయన రాజకీయ భవిష్యత్తును సందిగ్ధంలో పడేసింది. అయితే, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తాను కుటుంబంతో గొడవపడి బయటకు వచ్చానని, ఎప్పటికైనా మళ్లీ తన సొంత గూటికే చేరుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### - ఎవరు పిలిచినా బీజేపీలో చేరేందుకు రెడీ

రాజాసింగ్ తన నిలువెల్లా బీజేపీ రక్తమే ప్రవహిస్తోందని, తాను ఎప్పటికీ బీజేపీ మనిషినేనని చెప్పుకొస్తున్నారు. రాష్ట్ర స్థాయి నేతలు లేదా కేంద్ర నాయకత్వం నుంచి పిలుపు వస్తే వెనుకాడకుండా పార్టీలో చేరిపోతానని స్పష్టం చేశారు. ఒక రకంగా బీజేపీ అగ్ర నాయకత్వం వైపు ఆయన దీనంగా చూస్తున్నారని, తిరిగి పార్టీలో చేరడం కోసం ఆయన తీవ్రంగా ఆరాటపడుతున్నారని ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. నిజానికి రాజాసింగ్ పార్టీకి దూరం కావడానికి ఆయన తొందరపాటే కారణం. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగిన సమయంలో, తాను కూడా పోటీలో ఉంటానని హడావుడి చేస్తూ ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. అప్పటికే ఆయన వ్యవహారశైలితో విసిగిపోయి ఉన్న రాష్ట్ర నేతలు, ఆ రాజీనామాను వెంటనే ఆమోదించి ఆయనకు షాక్ ఇచ్చారు.

### - అనర్హతా వేటు వేసే చాన్స్ ఉన్నా పట్టించుకోని బీజేపీ

సాధారణంగా గెలిచినపార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకుంటే అనర్హతా వేటు పడుతుంది. అయితే బీజేపీ ఫిర్యాదు చేయాలి. కానీ ఆయన పదవిని ఊడగొట్టడానికి బీజేపీ ఆసక్తిగా లేదు. రాజీనామా చేసినప్పటి నుండి ఆయన ఏ పార్టీలోనూ చేరలేక, స్వతంత్రంగానే కొనసాగుతున్నారు. ఆయన హిందుత్వ వాదానికి బీజేపీ తప్ప మరే పార్టీ సరిపోదు, అదే సమయంలో ఇతర పార్టీలు కూడా ఆయనను చేర్చుకునే సాహసం చేయడం లేదు. ప్రస్తుతం రాజాసింగ్ తనకున్న పరిచయాలతో మళ్లీ పార్టీలో యాక్టివ్ కావాలని చూస్తున్నారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో ఉన్న సత్సంబంధాలను ఉపయోగించుకుని, కేంద్ర పెద్దల ద్వారా బీజేపీలోకి రీ-ఎంట్రీ ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు.

### - తెలంగాణ నేతలందరితోనూ సున్నమే!

రాజాసింగ్ ఎవరితోనూ సఖ్యతగా ఉండరు. తెలంగాణ బీజేపీలోని కీలక నేతలైన కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ,రామచంద్రరావు వంటి వారితో రాజాసింగ్‌కు సత్సంబంధాలు లేకపోవడం ఆయనకు పెద్ద మైనస్‌గా మారింది. రాష్ట్ర నేతల నుంచి గ్రీన్ సిగ్నల్ రాకుండా కేంద్ర పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకునే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. గతంలో వివాదాస్ప వీడియోలు పెట్టి మత సామరస్యాన్ని దెబ్బతీసినందుకు సస్పెన్షన్‌కు గురైనప్పుడు, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మాత్రమే పార్టీ ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేసి టిక్కెట్ ఇచ్చింది. ఇప్పుడు కూడా అదే పరిస్థితి పునరావృతమయ్యేలా కనిపిస్తోంది. ఎన్నికల వరకు ఆయనను వెయిటింగ్ లిస్టులో ఉంచి, చివరి నిమిషంలో పార్టీలోకి తీసుకునే అవకాశం ఉంది. అప్పటివరకు రాజాసింగ్ తన రాజకీయ ఉనికిని కాపాడుకుంటూ, బీజేపీ పెద్దల పిలుపు కోసం ఎదురుచూడక తప్పని పరిస్థితి నెలకొంది.

# ఫిబ్రవరిలోనే తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు

### - గ్రేటర్ హైదరాబాద్ సహా, సర్కార్ ప్రయత్నాలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నగారాకు సమయం దగ్గరపడుతోంది. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీ కాలం ముగియనుండటంతో, 2025 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసిన ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఫిబ్రవరి మొదటి వారంలోనే ఈ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించి ఆ నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలోని మెజారిటీ మున్సిపాలిటీల గడువు 2025 జనవరి 26తో ముగిసింది. పాత పాలక వర్గాల గడువు ముగిసిన వెంటనే ప్రత్యేక అధికారుల పాలన విధించారు. ఇప్పటికే ఏడాది అవుతున్నందున సాధ్యమైనంత త్వరగా ప్రజాస్వామ్య పద్ధతిలో కొత్త పాలక మండళ్లను ఎన్నుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన, వార్డుల వారీగా విభజన ప్రక్రియపై ఇప్పటికే దృష్టి సారించింది. మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. కోర్టులో ఉన్నందున అధికారికంగా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి.. పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారు. జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించేలా ఎన్నికల సంఘం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మార్చిలో విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఉంటాయన్న ఉద్దేశంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి అగ్నిపరీక్షగా మారనున్నాయి.

గ్రామాల్లో తాము పట్టు నిరూపించుకున్నామని కాంగ్రెస్ భావిస్తోంది. పట్టణాల్లోనూ తమదే పట్టు అని అనుకుంటున్నారు. బీఆర్ఎస్ , బీజేపీ తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాయి. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని మున్సిపాలిటీలు మరియు ప్రధాన నగరాల పీఠాలను దక్కించుకోవడమే లక్ష్యంగా పార్టీలు వ్యూహప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు జనవరి 2020లో జరిగాయి. తెలంగాణలో జరిగిన ఈ ఎన్నికల్లో అప్పటి అధికార పార్టీ బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం 120 మున్సిపాలిటీలకు గానూ, టీఆర్ఎస్ 104 స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ 7, బిజెపి 2, ఎంఐఎం 2 స్థానాల్లో గెలిచాయి. ఎన్నికలు జరిగిన 9 కార్పొరేషన్లలోనూ టీఆర్ఎస్ జెండా ఎగురవేసింది. హైదరాబాద్‌లో మాత్రం హోరాహోరీ పోరు సాగింది. టీఆర్ఎస్ 56 డివిజన్లు , బిజెపి 48 డివిజన్లు , ఎంఐఎం 4 డివిజన్లు, కాంగ్రెస్ 02 డివిజన్లు గెలుచుకున్నాయి. ఈ సారి ఫలితాలను తారుమారు చేస్తామని పార్టీలు అంటున్నాయి.

## ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఆడి తప్పు చేశా..

## సెల్ఫీ వీడియో తీసుకొని యువకుడి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్,: 'ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడి తప్పుచేశా.. ఇటీవల నా స్నేహితుడు ఆ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడు. అయినా నేను మారలేదు. అత్యాశకు పోయా. నా కారణంగా కుటుంబం, స్నేహితులు ఎవరూ సంతోషంగాలేరు. నాకు బతుకుమీద ఆశలేదు' అంటూ ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈఘటన సూరారం ఠాణా పరిధిలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. రాజీవ్ గృహకల్పలో నివసించే రవీందర్(23) ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఉద్యోగం చేసి ప్రస్తుతం ఇంటివద్దే ఉన్నారు. కొంతకాలంగా ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌కు బానిసయ్యాడు.

## భువనేశ్వరి పొలిటికల్ ఎంట్రీ ఊహాగానాలు

**తిరుపతి,** నారా భువనేశ్వరి. పరిచయం అక్కర్లేని పేరు ఇది. నందమూరి తారక రామారావు కుమార్తెగా, చంద్రబాబు నాయుడు సతీమణిగా సుపరిచితులు ఆమె. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఆమె రాజకీయ పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యంగా తన భర్త ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో పర్యటనలు చేస్తుంటారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బిజీగా మారిన నేపథ్యంలో తరచు అక్కడ పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్నారు భువనేశ్వరి. చాలా ఏళ్లుగా కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. అయితే అక్కడ సొంత నివాసం కూడా లేదని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు చేసేవారు. దానికి చెక్ చెబుతూ కుప్పంలో సొంత ఇంటిని ఏర్పాటు చేసుకున్నారు చంద్రబాబు. భువనేశ్వరి తరచు అక్కడకు వెళ్తూ పార్టీ పరిస్థితిని తెలుసుకుంటూ ఉంటారు. మొన్ననే ఆమె కుప్పం వెళ్లి వచ్చారు. తాజాగా తన తండ్రి సొంత గ్రామం నిమ్మకూరులో పర్యటిస్తున్నారు భువనేశ్వరి. దీంతో ఆమె వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం ప్రారంభం అయింది.

అయితే మరోవైపు మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి విషయంలో సైతం ఇటువంటి ప్రచారం వచ్చింది. దానిపై ఆమె క్లారిటీ ఇచ్చారు కూడా.స్వర్గీయ నందమూరి తారక రామారావుసొంత గ్రామం నిమ్మకూరు. కృష్ణాజిల్లాలోని పామర్రు మండలంలో ఉంటుంది ఈ గ్రామం. అయితే తరచూ నందమూరి తారక రామారావు కుటుంబ సభ్యులు ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. గతంలో నందమూరి బాలకృష్ణ సైతం ఈ గ్రామాన్ని సందర్శించారు. తాజాగా నారా భువనేశ్వరి ఆ గ్రామాన్ని సందర్శించారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంతో తమకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామస్తులతో మమేకమయ్యారు. వారితో ముచ్చటించారు. నారా భువనేశ్వరి రాకతో గ్రామంలో సందడి నెలకొంది. అయితే తరచూ ఇలా భువనేశ్వరి పర్యటనలు చేస్తుండడంతో పొలిటికల్ ఎంట్రీ పై రకరకాల చర్చ నడుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో చంద్రబాబు అరెస్టయ్యారు. ఆ సమయంలో నారా భువనేశ్వరి ధైర్యంతో ముందుకు సాగారు.

చంద్రబాబును 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచారు. ఆ సమయంలో భువనేశ్వరి రాజమండ్రిలోనే ఉండిపోయారు. తన భర్తను అకారణంగా అరెస్టు చేశారంటూ నాడు భువనేశ్వరి న్యాయం గెలవాలి అంటూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేశారు. అయితే అంతవరకు ఆమె రాజకీయ వేదికలను పంచుకోవడం లేదు. కానీ భర్త ఇబ్బందుల్లో ఉండడంతో ఆమె బయటకు రావడం తప్పలేదు. వాస్తవానికి భువనేశ్వరి మంచి వ్యాపారవేత్త. చంద్రబాబు హెరిటేజ్ సంస్థలను ఏర్పాటు చేసి రాజకీయాల్లోకి వచ్చేసారు. ఆ కంపెనీల బాధ్యతను సుదీర్ఘకాలం చూశారు భువనేశ్వరి. బ్రాహ్మణి రావడంతో పూర్తి బాధ్యతలు ఆమెకు అప్పగించి కేవలం మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో మాత్రమే కొనసాగుతున్నారు. అయితే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా ఆయన స్వగ్రామం నిమ్మకూరులో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు భువనేశ్వరి. దీంతో ఆమె కృష్ణా జిల్లా నుంచి పొలిటికల్ ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఆమె రాజకీయాల్లోకి రారు కానీ.. భర్త ప్రాతినిధ్య వహించే కుప్పం నియోజకవర్గ ప్రజలకు మాత్రం నిత్యం అందుబాటులో ఉంటున్నారు.

## కోనసీమలో ఓఎన్జీసీ డ్రిల్లింగ్

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్‌షోర్ చమురు గ్యాస్ డ్రిల్లింగ్‌కు షరతులతో కూడిన ఎన్‌వోసీ జారీ చేసింది. కృష్ణా జిల్లాలో 20 చోట్ల డ్రిల్లింగ్‌కు ఎన్‌వోసీ మంజూరు చేశారు. డిస్కవర్డ్ స్మాల్‌ఫీల్డ్ పాలసీ 2018 కింద ఇప్పటికే వేదాంతకు అనుమతులు ఇచ్చారు. ఈ క్రమంలో మొత్తం 35 చోట్ల డ్రిల్లింగ్‌కు ఎన్‌వోసీ కోసం వేదాంత ధరఖాస్తు చేసుకోగా.. 20 చోట్ల మాత్రమే ఎన్‌వోసీ మంజూరు చేశారు. వేదాంత లిమిటెడ్ (కెయిర్న్ ఆయిల్ ఒ గ్యాస్ డివిజన్) సంస్థకు 'డిస్కవర్డ్ స్మాల్ ఫీల్డ్ పాలసీ 2018' కింద అప్పగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రతిపాదిత బ్లాక్ మధ్యలో బందరు కాలువ వెళ్తున్నందున.. ఆన్షోర్ ఆయిల్, గ్యాస్ అభివృద్ధి, ఉత్పత్తి కోసం వివిధ గ్రామాల్లోని 35 ప్రదేశాలలో బావులు తవ్వడానికి ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ నుంచి 'అభ్యంతరం లేదని' మంజూరు చేయాలని వేదాంత కోరింది. ఏపీ ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించిన తర్వాత వేదాంతకు 20 బావులు తవ్వడానికి ఎన్‌వోసీ జారీ చేసింది. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని విజయవాడలోని ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్), నీటిపారుదల శాఖ, విజయవాడలోని చీఫ్ ఇంజనీర్, కృష్ణా డెల్టా సిస్టమ్, కృష్ణా జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. ఈ ఎన్‌వోసి కేవలం నీటిపారుదలశాఖకు సంబంధించి మాత్రమే జారీ చేశారు. వేదాంత తమ కార్యకలాపాలు ప్రారంభించే ముందు.. అన్ని సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులను నిబంధనల ప్రకారం పొందాల్సి ఉంటుంది. బందరు కాలువ, కేడీఎస్ కాలువ నెట్‌వర్క్, డ్రైనేజీ నెట్‌వర్క్, చెరువులు, రిజర్వాయర్ల నుంచి నీటిని ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. నీటి వనరులను కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అందుకే ఈ ఔాఅలో కొన్ని షరతులు విధించారు.

బావులు తవ్వేటప్పుడు నీటిపారుదలకు సంబంధించి ఎలాంటి ఆటంకం కలిగించకూడదు. బందరు కాలువ వంటి నేరుగా నీటిని వాడకూడదు. ఈ నిబంధనలు పాటించకపోతే, అనుమతులు రద్దు అయ్యే అవకాశం ఉందివేదాంత సంస్థ తమ కార్యకలాపాలు ప్రారంభించే ముందు, పర్యావరణ, అటవీ, ఇతర సంబంధిత శాఖల నుంచి కూడా కచ్చితంగాఅవసరమైన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాతే, బావుల డ్రిల్లింగ్ మొదలవుతుంది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. దేశీయ చమురు ఉత్పత్తి పెరగడానికి దోహదపడుతుంది అంటున్నారు. అయితే స్థానిక ప్రజల ప్రయోజనాలను, పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పనులు జరగాలని అందరూ కోరుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియను నీటిపారుదల శాఖతో పాటుగా కృష్ణా జిల్లా ప్రభుత్వ అధికారులు పర్యవేక్షిస్తారు.

## పాతబస్తీలో రౌడీల హల్‌చల్

చార్మినార్, : పాతబస్తీలో నిత్యం హత్యలు, హత్యాయత్నాలతో రౌడీషీటర్లు అలజడి రేపుతున్నారు. భూ కబ్జాలు, అక్రమ వసూళ్లతో సామాన్యులను ఆందోళనకు గురిచేస్తున్నారు. హద్దుమీరిన రౌడీ జులుం ప్రభుత్వానికి తలనొప్పిగా మారటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. పోలీసుల కౌన్సెలింగ్‌ను ఖాతరు చేయకుండా దందాలకు పాల్పడుతున్న 74 మంది రౌడీషీటర్లను గుర్తించారు. నగర సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీయిజానికి ముకుతాడు వేసేందుకు సన్నద్ధమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల పలు నేరాలతో ప్రమేయం ఉన్నట్టు గుర్తించిన రౌడీషీటర్ల నివాసాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు.

## అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు

తాండూరు, : మండల పూజలను పురస్కరించుకొని తాండూరులోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజన మండలి అధ్వర్యంలో మేళతాళాలతో భజన సంకీర్తనలు అలరించాయి. అర్చకులు కుమార్ స్వామి, వరుణ్ స్వామి వారికి చేసిన దీపాలంకరణ భక్తులకు కనువిందు చేసింది.

## ఆరుబయట వాహనం.. సెల్లార్‌లో వ్యాపారం!

హుజూర్‌నగర్, : జిల్లాలోని పురపాలికల్లో సెల్లార్లు వ్యాపార నిలయంగా మారాయి. వాటిలో వాహనాలను నిలుపుకొనే వెసులుబాటు కల్పించాలి. ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్, దస్తులు, మెకానిక్, తదితర వాటికి ఉపయోగిస్తున్నారు. ఆసుపత్రి నిర్వాహకులు మాత్రం ల్యాబ్‌లు, ఆపరేషన్ థియేటర్లకు వాడుకుంటున్నారు. దీంతో వాహనదారులు తమ వాహనాలను ఆరుబయటే నిలుపుతున్నారు. జిల్లాలోని ఐదు పురపాలికల్లో 42 వరకు సెల్లార్లున్నాయి. వీటిలో అత్యధికం దుకాణాలు నిర్వహిస్తున్నారు. అందులో ఎవరూ వాహనాలను నిలపడం లేదు. కొందరు నిర్వాహకులు సామగ్రి ఉంచి తాళం వేస్తున్నారు.

## కష్టాలకు ఎదురీది.. బాధ్యతలు గుర్తెరిగి

భువనగిరి, : రాజపేట, బేగంపేటకు చెందిన సరితను యాదగిరిగుట్ట మండలం బాహుపేట పంజాల భాస్కర్‌కు ఇచ్చి గత 20 ఏళ్ల క్రితం వివాహం జరిపించారు. ఇద్దరు అమ్మాయిలు, ఓ కుమారుడు జన్మించిన తదుపరి భర్త సైకిల్‌పై వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. చిన్నప్పటి నుంచి గారాబంగా పెరిగిన సరితకు ఒక్కసారిగా ముగ్గురు పిల్లల సంరక్షణతో పాటు కుటుంబ బాధ్యతలు మీద పడ్డాయి. పదో తరగతి చదువుకున్నప్పటికీ చేసేదేమీ లేక వ్యవసాయ కూలీగా, స్థానికంగా ఉపాధిహామీ పనికి వెళ్లి కుటుంబాన్ని నెట్టుకొస్తుంది.

## మద్దెల చెరువు గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా పిట్లం మండలం మద్దెల చెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని శనివారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, గ్రామ సర్పంచ్ కళావతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా, గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పిట్లం మండల ఎంపిఓ నాగరాజు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అరిగే సావిత్రి చేయూత

ఎల్లారెడ్డి, : కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో సయ్యద్ ఉస్మాన్ అనే నిరుపేద కుటుంబానికి అరిగే సావిత్రి శనివారం బియ్యం పంపిణీ చేశారు. ఉస్మాన్ కుమార్తె వివాహం కోసం ఈ సహాయం అందిస్తున్నట్లు, అవసరమైతే మరిన్ని సాయం చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, నాయకులు మంగలి రాజు, ఆకుల నవీన్, ముజ్జుబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సర్పంచ్, సభ్యులతో కలిసి పనిచేయాలి

జుక్కల్, : ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం బ్రహ్మాజీవాడి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అంజానబాయ్ రఘుపతి, వార్డు సభ్యులకు డా. పైడి ఎల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేసి, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## బాణాపూర్ గ్రామ అభివృద్ధికి పైడి ఎల్లారెడ్డి పిలుపు

బాన్సువాడ, : కామారెడ్డి జిల్లా, బాన్సువాడలోని బాణాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి డా. పైడి ఎల్లారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి లక్షా 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఎన్నికల తర్వాత పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘటన 2025 డిసెంబర్ 27న జరిగింది.

## బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లోకి ఎమ్మెల్యే యాదయ్య స్వాగతం



చేవెళ్ల, : రంగారెడ్డి జిల్లా, చేవెళ్లలో శనివారం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన శంకర్ పల్లి మండలం దొంతన్ పల్లి సర్పంచ్ అబ్దుల్ అజీజ్ మహమ్మద్, ఉపసర్పంచ్ బాస్పల్లి బాలకృష్ణ, వార్డుమెంబర్లు ప్రభాకర్, అనిల్ గౌడ్, డేవిడ్, చిట్టి రాజు, గీతా శ్రీనివాస్, వారి అనుచరులు పది మంది నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈ చేరికలు జరిగాయని ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాచుపల్లి వాసవి క్లబ్ ప్రారంభోత్సవానికి అల్లాడి మహేష్ గుప్తాకు ఆహ్వానం

నిజాంపేట, : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి వాసవి క్లబ్%-%కాసాని ఫామ్‌లో జనవరి 4న జరగబోయే ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ శ్రీ వాసవి సేవక్ అధ్యక్షులు అల్లాడి మహేష్ గుప్తాను ఆయన బృందంతో కలిసి శనివారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు సంగమేశ్వర్, నవీన్, నితీష్, రఘు తదితరులు పాల్గొంటారు. ఈ ప్రారంభోత్సవం హైదరాబాద్, కుత్బుల్లాపూర్ ప్రాంతంలో జరగనుంది.

## సర్పంచ్ లను శాలువాలతో సన్మానించిన: మైనంపల్లి



కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) మేడక్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తనయుడు మానంపల్లి రోహిత్ నాయకత్వంలో మేడక్ నియోజకవర్గంలో 75% కాంగ్రెస్ అభ్యర్థులు సర్పంచ్‌లుగా విజయం సాధించారు. ఇది రాష్ట్రంలోనే అత్యధిక శాతం. మైనంపల్లి రోహిత్ సమర్థ నాయకత్వానికి ఒక గొప్ప సాక్ష్యం. మేడక్ రాష్ట్రంలో నంబర్ స్థానంలో నిలిచిన విషయం తెల్సిందే.పాపన్నపేట్ మండలం లోని కాంగ్రెస్ సర్పంచ్ లు అందరూ కొంపల్లి వచ్చి వారి నాయకుడు మైనంపల్లి ని మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచి వార్డు మెంబర్స్ అందరిని మైనమపల్లి శాలువాలతో సన్మానించారు. అనంతరం ప్రేమ విందు ఇచ్చారు.మెడక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయ గౌడ్ ప్రెసిడెంట్స్ ని సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు తిడుగా ఉంటానని ఇచ్చిన హామీలు నే రవేరుస్తానని మైనంపల్లి తెలిపారు.వందల సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి,సంక్షేమ ఫలాలు అందించే దిశగా ఎమ్మెల్యే సత్యం నేతృత్వంలో పని చేస్తాం

- బూరుగుపల్లి గ్రామ ఉప సర్పంచ్
- కల్లెపల్లి చంద్రయ్యా వార్డు సభ్యులు
- ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్ వార్డు సభ్యులు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, వార్డు సభ్యులు కొలుపుల మల్లేశం,కల్లెపల్లి మమత, అక్కరాజు తిరుపతితో పాటు గ్రామానికి చెందిన కనపర్తి వెంకట చారి, సూదుల రవి, నలిమెల నాగేష్, సురుగు నాంపల్లి, ఆకుల సుధాకర్, అక్కరాజు చంద్రయ్యలు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ చేరికల కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుపుల ప్రవీణ్, పెంచాల సత్తయ్య, అతికం చంద్రయ్య, గడ్డం శ్రీనివాస్, కల్లెపల్లి శంకరయ్య, కొలుపుల మల్లయ్య, కుంభాకారి నాగార్జున్, కల్లెపల్లి లక్ష్మణ్, పెరుక సుధాకర్ల ఆధ్వర్యంలో జరగగా, చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,
"ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. గ్రామస్థాయి నాయకుల చేరికలతో పార్టీ బలం మరింత పెరుగుతోంది. బూరుగుపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని" హామీ ఇచ్చారు.అనంతరంకాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య, తదితర వార్డు సభ్యులు మాట్లాడుతూ, "ప్రజలకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరాము. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం నాయకత్వంలో పనిచేస్తాం" అని పేర్కొన్నారు.

## ఇబ్రహీంపట్నం బస్టాండ్‌లో సౌకర్యాల లేమిపై వినతి



ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా,ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీయస్ ఆర్టీసీ) బస్టాండ్‌లో మరుగుదొడ్లు నిర్వహించడంతో పాటు మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ స్థానిక నాయకులు శనివారం మెట్ పల్లి డిపో మేనేజర్ టి. దేవరాజ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు కంతి రమేష్, చింతకుంట శంకర్ మాట్లాడుతూ–దాదాపు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్‌లో ఇప్పటికీ తాగునీరు, మూత్రశాలలు, కూర్చునేందుకు కుర్చీలు వంటి కనీస సదుపాయాలు లేక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సలీం, నల్లూరు సాగర్, కనక జగన్, ఒద్దే సోమేశ్, బద్దీ రాములు, గుమ్మడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ హై స్కూల్ విద్యా కమిటీ ఆధ్వర్యంలో సర్పంచ్ కనుకయ్యకు ఘన సత్కారం - మెమోంటో అందజేత





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్యను శనివారం కరీంనగర్-మంకమ్మతోటలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. విలాసాగర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకయ్యకు శాలువా కప్పి, జ్ఞాపిక (మెమోంటో)ను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ విద్యాభివృద్ధిలో సర్పంచ్ కనకయ్య చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని పేర్కొంటూ, పాఠశాలల మౌళిక సదుపాయాల మెరుగుదలకు ప్రజాప్రతినిధులు,సంఘాలు కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ జనరల్ సెక్రటరీ గడప కోటేశ్, కోశాధికారి రుద్ర ఆంజనేయులు, పద్మతింటి సత్తయ్య, కొండ రాజయ్య, స్వదేశ్ కుమార్, పొలాడి వెంకటేశ్వర రావు, చారి, గడప నారాయణ, ముమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాగృత్ హైదరాబాద్ సురక్షిత హైదరాబాద్

### దేశంలోనే అతిపెద్ద కార్యక్రమం: సి పి సజ్జనార్



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లో 15 శాతం తగ్గిన నేరాలు. సాంకేతిక పరిజ్ఞానం, నిరంతర నిఘా, ప్రజల భాగస్వామ్యంతో హైదరాబాద్ పోలీసులు 2025లో సత్ఫలితాలను సాధించారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు సమర్థంగా పనిచేశారని, ఫలితంగా గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాలు గణనీయంగా 15 శాతం తగ్గాయని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనార్ తెలిపారు. బంజారాహిల్స్ లోని ఐసీసీసీ ఆడిటోరియంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన 2025 వార్షిక నివేదికను విడుదల చేశారు. గతేడాది (2024)లో నగరవ్యాప్తంగా 35,944 కేసులు నమోదు కాగా, 2025లో ఆ సంఖ్య 30,690కి తగ్గింది. ముఖ్యంగా ఆస్తి సంబంధిత నేరాల్లో 28 శాతం, శరీరాకృతికి సంబంధించిన నేరాల్లో 16 శాతం తగ్గుదల నమోదైంది. హత్య కేసులు గతేడాది 77 ఉండగా, ఈసారి 69కి తగ్గాయి. చోరీ సొత్తు రికవరీలోనూ పోలీసులు మెరుగైన ప్రతిభ కనబరిచారు. మొత్తం రూ.22.30 కోట్ల విలువైన సొత్తును రికవరీ చేసి, 61 శాతం రికవరీ రేటుతో రికార్డు సృష్టించారు.

**సైబర్‌నేరాలపై ఉక్కుపాదం**

డిజిటల్ మోసాల కట్టడికి తీసుకున్న చర్యలు ఫలించాయి. గతేడాది 3,111 సైబర్ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది అవి 2,286కి పరిమితమయ్యాయి. సైబర్ నేరాల నిరోధంలో ఇది 27 శాతం తగ్గుదల అని సీపీ వివరించారు. 'జాగృత్ హైదరాబాద్ – సురక్షిత హైదరాబాద్' పేరుతో చేపట్టిన దేశంలోనే అతిపెద్ద ఇంటింటి అవగాహన కార్యక్రమం ఇందుకు దోహదపడిందన్నారు. అడుగడుగునా 'ఐస్' నిఘా: నగర భద్రతలో సీసీటీవీ కెమెరాలదే కీలకపాత్ర అని సీపీ పేర్కొన్నారు. ప్రస్తుతం నగరంలో కమ్యూనిటీ నిఘాతో కలిపి మొత్తం 5.2 లక్షలకు పైగా కెమెరాలు ఉన్నాయి. వీటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'ఐస్' ఎంపవరింగ్ యువర్ ఎవ్రీడే సేఫ్టీ) పేరుతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని, అడ్వాన్స్‌డ్ సిటీ సర్వైలెన్స్ గ్రిడ్ ప్రోటోకాల్ ద్వారా నేరస్థుల కదలికలను పసిగట్టగలుగుతున్నామని తెలిపారు.

**విజన్‌2026**

మాదకద్రవ్య రహిత నగరం: రాబోయే ఏడాదికి సంబంధించి 'విజన్ 2026'ను సీపీ ఆవిష్కరించారు. హెచ్‌న్యూ ద్వారా డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దడం, సైబర్ భద్రతను మరింత బలోపేతం చేయడమే తమ తదుపరి లక్ష్యమని స్పష్టం చేశారు. పోలీసులపై ప్రజలకు ఉండే నమ్మకమే సురక్షిత నగరానికి పునాది అని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సజ్జనార్ పేర్కొన్నారు.

**ట్రాఫిక్‌వీధుల్లో ట్రాన్స్‌జెండర్లు..**

సామాజిక బాధ్యతలోనూ నగర పోలీసులు ఆదర్శంగా నిలిచారు. ట్రాఫిక్ విభాగంలో వినూత్నంగా ట్రాన్స్‌జెండర్లను 'ట్రాఫిక్ అసిస్టెంట్స్'గా నియమించి, సామాజిక సమ్మిళితతను చాటుకున్నారు. మరోవైపు 72వ మిస్ వరల్డ్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లు, గణేష్ నిమజ్జనం, బోనాలు, మిలాద్–ఉన్–నబీ వంటి పండుగలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి శ్రీనివాసులు, డిసిపిలు శ్వేత, అపూర్వ రావు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు మార్గదర్శకంగా అడ్వకేట్ డైరీ

**- మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు : కంతి మోహన్ రెడ్డి**




మెట్‌పేల్లి (ప్రశ్న న్యూస్) న్యాయవాదుల దైనందిన వృత్తి నిర్వహణకు అడ్వకేట్ డైరీలు ఎంతో దోహదపడతాయని మెట్‌పేల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం న్యాయవాదుల డైరీలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ, డైరీల్లో నూతన చట్టాల సమాచారం, కోర్టు ఫీజుల వివరాలు, వివిధ బార్ అసోసియేషన్లకు చెందిన న్యాయవాదుల సంప్రదింపు వివరాలు సమగ్రంగా ఉండటంతో న్యాయవృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఇవి ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. కేసుల నిర్వహణ, న్యాయపరమైన సూచనల కోసం ఈ డైరీలు ఒక ప్రామాణిక గ్రంథంలా ఉపయోగపడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్‌తో పాటు కొండా ప్రవీణ్ కుమార్, జిల్లా వెంకటేశ్వర్లు,మగ్గిడి వెంకట నర్సయ్య,ఏలేటి రామ్ రెడ్డి, బర్ల లక్ష్మణ్, సోమ భూమేశ్వర్,వడ్డేపల్లి శ్రీనివాసన్,దయాకర్ వర్మ, ఓగులపు శేఖర్,కట్టా నర్సాగౌడ్, ఒజ్జెల శ్రీనివాస్, రాంపల్లి జగన్, గంగాధరి రమేష్,మన్నె గంగాధర్, గురిజెలా గోపి, ఆకుల మానస,అలాల శంకర్, చైతన్య, యుగంధర్, విష్ణువర్ధన్, ద్యావని సత్యనారాయణ, చింతకుంట శంకర్, సందీప్, పురుషోత్తం తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వనపర్తి సాహితీ కళా వేదిక డాక్టర్ లివింగ్ స్టన్ కు నివాళి

వనపర్తి, : వనపర్తి పట్టణం గాంధీ చౌక్ కు చెందిన డాక్టర్ లివింగ్ స్టన్ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ గా వనపర్తి జిల్లా ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు.

## విషాదం.. హిందీ పండిట్ మృతి

సూర్యాపేట,: రాయపర్తి మండలం కొత్తూరు జడ్పీ పాఠశాలలో హిందీ పండిట్‌గా పనిచేస్తున్న మల్లెపాక రాము (37) అనారోగ్యంతో శనివారం తుంగతుర్తిలో కన్నుమూశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తికి చెందిన రాము కొంతకాలంగా కొత్తూరు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. వరంగల్–కాశిబుగ్గలో నివాసం ఉంటున్న ఆయన అకాల మరణంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మౌనం పాటించి నివాళులర్పించారు. రాముకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## చెరువులో పడిన ఆటో.. వ్యక్తి మృతి

ఆందోల్, : మెదక్ జిల్లా ఆందోలు మండలంలోని అన్నాసాగర్ చెరువులో ఆటో అదుపుతప్పి పడిపోవడంతో ఓ వ్యక్తి మృతి చెందారు. జోగిపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట మండలం జంబికుంట గ్రామానికి చెందిన మహేష్, విజయరావు ఆటోలో శనివారం జోగిపేట వైపునకు వెళ్తున్నారు. ఆటో అన్నాసాగర్ చెరువు కట్టపై ఉన్న జాతీయ రహదారిపైకి రాగానే కోతులు అడ్డుగా వచ్చాయి. వాటిని తప్పించే ప్రయత్నంలో ఆటో అదుపుతప్పి చెరువులో పడిపోయింది. ఈ ఘటనలో విజయరావు (55) అక్కడికక్కడే మృతిచెందాడు.

## శారద అదృశ్యం..

### భర్త ఫిర్యాదుతో పోలీసుల విచారణ

మక్తల్, : నారాయణపేట జిల్లా నర్వ మండలం ఉందెకోడ్ గ్రామానికి చెందిన శారద ఈ నెల 4వ తేదీ నుండి కనిపించకుండా పోయింది. ఆమె భర్త చెన్నప్ప బంధువుల ఇళ్లతో పాటు పలుచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో, చెన్నప్ప నర్వ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేయగా, పోలీసులు వివరాలు అడిగి తెలుసుకుని ఫిర్యాదు అందుకున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభమైంది.

## గురువును సంతృప్తికే పాలమూరు ప్రాజెక్టును పక్కకు పెట్టిన సీఎం

నాగర్‌కర్నూల్, : నాగర్ కర్నూల్ జిల్లాలో జాగృతి జనం బాటలో కార్యక్రమంలో భాగంగా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని వట్టెం రిజర్వాయర్, పంప్ హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత 10 ఏళ్లలో 10 సర్వేలు నిర్వహించి, 10 కోట్లు కన్సల్టెన్సీకి చెల్లించారని విమర్శించారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్ రెడ్డి, తన గురువును సంతృప్తి పరచడానికి పాలమూరు ప్రాజెక్టును పక్కన పెట్టి జిల్లా ప్రజలకు అన్యాయం చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.

## విద్యార్థి మృతిపై ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

జడ్చర్ల, : మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని కావేరమ్మపేటకు చెందిన ఇంటర్ విద్యార్థి ధనుష్ గుండెపోటుతో మృతి చెందడంపై ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లి విద్యార్థి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటానని తల్లిదండ్రులకు భరోసా కల్పించి ఓదార్చారు.

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ కార్యక్రమం

కోదాడ, : నూతనకల్ మండల కేంద్రంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలలో నట్టల నిర్మూలన కార్యక్రమాన్ని %ూూజూ% చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గొర్రెలు, మేకల పెంపకం దారులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను ఉపయోగించుకొని, నట్టల నివారణ మందును జీవాలకు అందించడం ద్వారా జీవాలు ఆరోగ్యంగా పెరుగుతాయని, తద్వారా అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో 1145 జీవాలకు నట్టల మందులు తాగించారు. మండల పశువైద్యాధికారి డా.యం. రవికుమార్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో

# చేరిన ఇద్దరు సర్పంచులు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం కొత్తపేట సర్పంచ్ ఇల్లెందుల రాజేశం,అలాగే మల్కాపూర్ గ్రామ సర్పంచ్



మడ్లపల్లి తులసి – గంగయ్య శనివారం అధికారికంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటివరకు భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) పార్టీలో కొనసాగిన కొత్తపేట సర్పంచ్ ఇల్లెందుల రాజేశం, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీ మారినట్లు తెలిపారు. అదే విధంగా మల్కాపూర్ సర్పంచ్ మడ్లపల్లి తులసి – గంగయ్య కూడా డాక్టర్ మేడిపల్లి సత్యం నాయకత్వంపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గ్రామ స్థాయి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ చేరికలతో చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని కార్యకర్తలు,నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# చేరు తండ వాసులకు అండగా ఉంటా

**– రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**బాండ్ పేపర్ లేదు బిండ్ పేపర్ లేదు అంతా మా ఇష్టం**

**అంటున్న మోదిన్ సాబ్ బాయి తాండవాసులు**



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ధర్పల్లి మండల చేరు తాండావాసుల ప్రమేయం లేకుండానే సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి అభిప్రాయం వీలు లేకుండా చేసిన మోదీసాబాయి తండావాసులు, తాండాలను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం రెండు కలిపి ఒక గ్రామ పంచాయతీగా నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా మొదటగా మోదిన్ సాబ్ బాయ్ తండావాసులు సర్పంచ్ గా ఉంటామని రెండవసారి మీకు సర్పంచ్ పదవి ఇస్తామని బాండ్ పేపర్ పై రాసిచ్చారు ఇప్పుడు మేము మీకు సర్పంచి పదవి ఇవ్వము ఏం చేసుకుంటారో చేసుకోండి అన్నారు. చేరు తండవాసులు ఈ వార్త విని కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల అబ్జర్వర్ వచ్చి విషయం తెలుసుకొని చట్ట ప్రకారం నడుస్తుంది మీరు కూడా నామినేషన్ వేయండి అని చెప్పి పోయారు అసలు విషయానికి వస్తే మా ఓట్లు సుమారు 150 ఉంటాయి వారి ఓట్లు 250 ఉంటాయి కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని మాకు విలువ ఇవ్వడం లేదు మాకు నిధులు రావడం లేదు అని వారు ఎమ్మెల్యే దగ్గర మొరపెట్టుకున్నారు ఎమ్మెల్యే స్పందిస్తూ మేము మీ తాండాకు అభివృద్ధి పనులు కేటాయిస్తాం మీకు న్యాయం చేస్తాను ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినిపించి వీలైతే జిపి ని కూడా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారని చేరు తాండా వాసులు అన్నరు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, గంగాధర్, అమ్రూ నాయక్, ధర్పల్లి సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, తాండవాసులు పాల్గొన్నారు.

# సీఎస్ఈలో ఎస్.స్వరాజ్ కు పీహెచ్.డీ



పటాన్‌చేరు (ప్రశ్న న్యూస్) హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.స్వరాజ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ద్వారా ద్రాక్ష సాగులో విప్లవాత్మక మార్పుల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వరాజ్ పరిశోధన, మొక్కల వ్యాధుల ముందస్తు గుర్తింపు, తీవ్రత వర్గీకరణ కోసం అధునాతన ఏఐ ఆధారిత హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. ఆప్టిమైజ్డ్ బ్యాండ్ ఎంపిక, ఫజీ సెగ్మెంటేషన్, ఐవోటీ ఆధారిత వాస్తవ సమయ పర్యవేక్షణతో డీప్ లెర్నింగ్ మోడళ్లను సమగ్రపరచడం ద్వారా, ప్రతిపాదిత వ్యవస్థ వ్యాధి గుర్తింపు, తీవ్రత అంచనాలో అధిక ఖచ్చితత్వాన్ని సాధించడంతో పాటు సకాలంలో పంట రక్షణ, మెరుగైన వ్యవసాయ ఉత్పాదకతకు మద్దతు ఇస్తుందని వివరించారు.ఈ అధ్యయనం అద్భుతమైన పనితీరును ప్రదర్శిస్తోందని, 93 శాతం కంటే ఎక్కువ ఖచ్చితత్వాన్ని సాధిస్తుందని తెలిపారు. మొక్కల వ్యాధి పర్యవేక్షణ కోసం తెలివైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తోందని వెల్లడించారు.డాక్టర్ స్వరాజ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

**రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి**

**జర్నలిస్టుల హక్కులు కాలరాస్తే చూస్తూ ఊరుకోం**

**అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్స్ ఇవ్వాలి**

**టియూడబ్ల్యూజే (హెచ్ 143) డిమాండ్**

**జిల్లా కలెక్టరేట్ ల ముందు ఆందోళన... డిఆర్ఓ కు వినతి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూడబ్ల్యూజే (హెచ్ 143)ఉమ్మడి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, జిల్లా కన్వీనర్ సురేందర్ రెడ్డి లు విమర్శించారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జర్నలిస్టులు మెదక్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి డిఆర్ఓ భుజంగ రావు కు వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని వారు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. మండల స్థాయిలో లక్ష జనాభా పైన ఉంటే గతంలో అదనంగా కార్డులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం మండలానికి ఒక కార్డు, నియోజకవర్గానికి అసలు కార్డులే లేకుండా ఎత్తివేయడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పున్న పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు.ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టియుడబ్ల్యూజే (హెచ్ 143)సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్, సంగమేశ్వర్, గోవర్ధన్ రెడ్డి, రహమద్, రాఘవులు, యాదగిరి, కార్తీక్, సోని రాజు, గిరి, శ్రీనివాస్, ఉషయ్య, శేఖర్ గౌడ్, హమీద్, ఆంజనేయులు, రవి,యాదగిరి, వంశీ, సంగమేశ్వర్, చంద్ర శేఖర్, అరవింద్, జయరాజ్, యూసుఫ్, ఇంతియాజ్ అబ్రహం, రాణి,కే. వేణుగోపాల్, జి. భాస్కర్ గౌడ్, చెంది శ్రీనివాస్, పెద్దిగారి నగేష్ గుప్త, టి. నాగరాజు, మచ్చయాదగిరి, డి.నవీన్, శ్రీకాంత్, రఘు, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలో రెండు ఏటీఎమ్ లలో చోరీ

**ఐదు స్పెషల్ టీం ల ఏర్పాటు, ముమ్మరంగా తనిఖీలు**

**జనసాంద్రత ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంపు**

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఈ రోజు తెల్లవారుజామున నిజామాబాదు నగరంలో టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగ్ర బ్రాంచ్ కు సంబంధించిన డెవలప్మెంట్ క్రెడిట్ బ్యాంక్ ఏ. టి. ఎమ్ మరియు టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్ని చౌరస్తా వద్ద గల ఎస్.బి.ఐ బ్యాంక్ ఏ. టి. ఎమ్ లను గుర్తుతెలియని దొంగలు దాడి చేసి అందులో గల నగదును దాదాపు 30 లక్షల వరకు దోచుకుని వెళ్లినటువంటి సంఘటన స్థలాన్ని పర్యవేక్షించిన నిజామాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ ఎం. రాజేష్ చంద్ర, ఐ.పీ.ఎస్., ( కామారెడ్డి ) సంఘటన స్థలాన్ని పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సంఘటనల స్థలాలను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.

### తగు చర్యలు, సంఘటన స్థలాల పరిశీలన

ఏటీఎంల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి, చోరీ జరిగిన విధానం, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలను అధ్యయనం చేశారు.

### సీసీటీవీ ఫుటేజ్ సేకరణ

ఏటీఎం లోపలి మరియు పరిసర ప్రాంతాల సీసీటీవీ దృశ్యాలను సేకరించి విశ్లేషణకు ఆదేశించారు.

### ప్రత్యేక బృందాల ఏర్పాటు

క్లూస్ టీమ్, సాంకేతిక నిపుణులు, స్థానిక పోలీస్ బృందాలతో



మరియు 5 ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేశారు.

### పెట్రోలింగ్ పెంపు

రాత్రి వేళల్లో ముఖ్యంగా ఏటీఎంలు, బ్యాంకులు, జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో మొబైల్ పెట్రోలింగ్ పెంచారు.

### నిఘా కట్టుదిట్టం

జిల్లా లో ప్రవేశానిష్క్రమణ పాయింట్లలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు.

### బ్యాంకులతో సమన్వయం

ఏటీఎం భద్రతను బలోపేతం చేయడానికి బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకొని అలారం వ్యవస్థలు, అదనపు సీసీటీవీలు,



లైటింగ్ మెరుగుదలపై సూచనలు ఇచ్చారు.

### ప్రజలకు భరోసా

జిల్లా లో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉందని ప్రజలకు భరోసా కల్పించారు.

### త్వరిత చర్యల ఆదేశాలు

నిందితుల గుర్తింపు, పట్టుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని దర్యాప్తు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ చర్యలతో నగరంలో భద్రత మరింత బలోపేతం చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తున్నదని తెలియజేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) జి.బస్వారెడ్డి , నిజామాబాదు ఏసిపి రాజా వెంకటరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, 4 టౌన్ ఎస్హెచ్ఓ సతీష్ కుమార్ , టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, 4 టౌన్ ఎస్ఐ గంగాధర్ మరియు బ్యాంక్ మేనేజర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు ఏర్పడితే

# అధికారులదే బాధ్యత

**– ఖానాపూర్ లో ఎరువుల గిడ్డంగి ఆకస్మిక తనిఖీ**

**– ప్రతి సొసైటీలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండాలి**

**– కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్ లలో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్ పంటల సాగుకు అవసరమైన మేరకు పూర్తి స్థాయిలో ఎరువుల నిల్వలు జిల్లాకు కేటాయించబడ్డాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి సొసైటీకి ఎరువులను చేరవేస్తూ, రైతులకు పంపిణీ జరిగేలా కృషి చేయాలన్నారు. ఖానాపూర్ లోని ఎరువుల గిడ్డంగిని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లో నిల్వ ఉన్న యూరియా, ఇతర ఎరువులను పరిశీలించి, స్టాక్ వివరాల రిజిస్టర్ లో పొందుపరచిన వాటికి అనుగుణంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ఇప్పటివరకు జిల్లాకు ఈ సీజన్ లో వచ్చిన ఎరువుల నిల్వలు ఎన్ని, ఇంకనూ ఎంత పరిమాణంలో నిల్వలు రావాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నందున ఎక్కడ కూడా ఎరువుల కొరత ఏర్పడకుండా రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలకు చేరవేయాలని అధికారులకు సూచించారు. ఎరువుల కోసం ఎక్కడైనా రైతులు ఇబ్బందులు పడితే, సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడ కూడా ఎరువుల కోసం రైతులు క్యూ లైన్ లలో నిలబడడం వంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా, ముందుగానే వారికి రెండు విడతలకు సరిపడా



ఎరువుల బస్తాలను సొసైటీల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. ఎరువుల కేటాయింపులు, పంపిణీ ప్రక్రియలను ప్రతి రోజు పర్యవేక్షించాలని, ఎక్కడైనా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు నెలకొని ఉంటే పరస్పర సమన్వయంతో వెంటనే వాటిని పరిష్కరించుకోవాలని వ్యవసాయ, మార్క్ ఫెడ్, సహకార శాఖల అధికారులకు హితవు పలికారు. ఎరువుల పంపిణీ తీరుతెన్నులపై ప్రతి రోజు తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. నిల్వలు మిగిలి ఉన్నప్పుడే సొసైటీల ద్వారా ఇండెంట్ పెట్టి స్టాక్ తెప్పించుకునేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరియా ఎరువుల విషయమై రైతులు కూడా ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, జిల్లాలో ఇప్పటికే సరిపడా స్టాక్ ఉందని, యూరియా నిల్వలు ముందస్తుగానే తెప్పిస్తున్నామని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, సహకార శాఖ అధికారి రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## రాజాసాబ్ ప్రీ రిలీజ్
# ఈవెంట్ డేట్ ఫిక్స్




టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్, హారర్ థ్రిల్లర్ సినిమా ది రాజాసాబ్. మారుతి దర్శకత్వంలో.. పాన్ ఇండియా హీరో, డార్లింగ్ ప్రభాస్ నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. 2026 సంక్రాంతి కానుకగా.. జనవరి 9న ఈ సినిమా విడుదల కానుంది. ఇంకా 12 రోజుల్లో సినిమా విడుదల ఉండగా.. ప్రీ రిలీజ్ ఈవెంట్ ఎప్పుడు నిర్వహిస్తారా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రీ రిలీజ్ ఈవెంట్ తేదీని సినిమా నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వెల్లడించింది. డిసెంబర్ 2.. అంటే ఈరోజు ఖైతలపూర్ గ్రౌండ్స్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. రాజాసాబ్ సినిమా రన్ టైమ్ ఇటీవలే ఫిక్సయింది. సినిమా నిడివి మూడు గంటలకు పైగా ఉండటంతో సినిమా స్టోరీ ఎలా ఉంటుందోనన్న ఆసక్తి నెలకొంది. ఇటీవల వస్తున్న ప్రభాస్ సినిమాలు 3 గంటలకు పైగానే ఉన్నాయి. కానీ.. మారుతి సినిమాల నిడివి సుమారుగా 2 గంటల వరకే ఉంటాయి. వీరిద్దరి సినిమాలతో వస్తోన్న తొలి సినిమా కావడంతో.. భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, టీజర్ ఆకట్టుకున్నాయి. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. సంజయ్ దత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# ఛాంపియన్‌ను వేరొకరు తీసి ఉంటే..

టాలీవుడ్ హీరో శ్రీకాంత్ కొడుకు రోషన్ హీరోగా.. ప్రదీప్ అద్వైతం తెరకెక్కించిన సినిమా ఛాంపియన్. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న ఈ సినిమా విడుదలైంది. పీరియాడికల్ స్పోర్ట్స్ యాక్షన్ మూవీగా తెరకెక్కిన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబడుతోంది. ఈ సినిమా శుక్రవారం సక్సెస్ మీట్ జరుపుకోగా.. నిర్మాత స్వప్న దత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదే సినిమాను మరొకరు తీసి ఉంటే.. క్రిటిక్స్ ఇలాంటి రివ్యూలే ఇచ్చేవారు కాదన్నారు. తమకుతేలికగా తెరకెక్కించే సినిమాలు నచ్చవని, కష్టమైన సినిమాలను నిర్మించడంలోనే తృప్తి ఉందన్నారు. సినిమా రన్ టైమ్ తగ్గించేందుకు ఇష్టపడలేదు ఎందుకు అని ఒక విలేఖరి ప్రశ్నించగా.. ఏదైనా చెప్పడం చాలా సులువు అని, చేయడం కష్టమన్నారు. సినిమాలో ఏదిపడితే అది ఎడిట్ చేసుకుంటూ వెళ్తే.. సినిమా ఉండదని, అందులో కొన్ని సీన్లు మాత్రమే ఉంటాయని అభిప్రాయపడ్డారు. నెక్సట్ సినిమా ఏంటని మరొకరు అడగ్గా.. తాము నిర్మించబోయే తదుపరి సినిమా కల్కి 2 అని జవాబిచ్చారు స్వప్న దత్. ఇక తొలిరోజు ఛాంపియన్ సినిమా రూ.4.50 కోట్లు వసూలు చేసింది.

## WR2 ఫ్లాప్ పై క్లారిటీ ఇచ్చిన
# నాగవంశీ



ఒకానొకప్పుడు వరుస ఓటములతో ఉక్కిరి బిక్కిరి అయిన జూనియర్ ఎన్టీఆర్.. టెంపర్ సినిమాతో మళ్లీ సక్సెస్ బాటపట్టారు. నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, అరవింద సమేత, ఆర్ఆర్ఆర్, దేవర వంటి సినిమాలతో బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో సత్తా చాటారు. గతేడాది రిలీజైన దేవర మిక్సడ్ టాక్ సంపాదించినా.. భారీ వసూళ్లు సాధించింది. ఇలా వరుసగా హిట్స్ తో దూసుకెళ్తున్న తారక్ కు వార్ 2 సినిమా బ్రేకులు వేసింది. బాక్సాఫీస్ వద్ద ఊహించిన రిజల్ట్ కనిపించలేదు. డిజాస్టర్ టాక్ తో సినిమా కలెక్షన్లు పడిపోయాయి. హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ నటించిన ఈ సినిమాను తెలుగులో.. ప్రొడ్యూసర్ నాగవంశీ డిస్ట్రిబ్యూటర్ గా వ్యవహరించారు. సుమారు రూ.80 కోట్లకు సినిమాను డిస్ట్రిబ్యూట్ చేసి నష్టపోవడంతో.. నాగవంశీకి కోలుకోలేని దెబ్బ తగిలిందంటూ వార్తలొచ్చాయి. తాజాగా ఈ రూమర్లపై నాగవంశీ స్పందించి.. వార్ 2 నష్టాలపై క్లారిటీ ఇచ్చారు. వార్ 2ను 68 కోట్లకు కొనగా.. సినిమా ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో.. ఒప్పందం ప్రకారం యష్ రాజ్ ఫిలిమ్స్ వారు తమకు తాముగానే ముందుకొచ్చి రూ.18 కోట్లు వెనక్కిచ్చినట్లు తెలిపారు. ఇక సినిమా రూ.35-40 కోట్ల వరకూ వసూళ్లు చేసిందన్నారు. ఫలితంగా తనకు కలిగిన నష్టం.. రూ.10-15 కోట్ల మధ్య మాత్రమే ఉన్నట్లు వివరించారు.

# ది పారడైజ్ తర్వాత సెన్సిబుల్ డైరెక్టర్‌తో నాని సినిమా?



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న ది పారడైజ్ సినిమాలో.. గతంలో ఎప్పుడూ కనిపించని లుక్‌లో నాని కనిపించనున్నారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగాయి. వచ్చే ఏడాది వేసవిలో సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. ది పారడైజ్ షూటింగ్ పూర్తికాగానే ఏప్రిల్ 2026 నుంచి సుజిత్ డైరెక్షన్లో మరో యాక్షన్ డ్రామా సినిమా షూటింగ్ షురూ కానుంది. ఈ క్రమంలో నాని మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ్ఖ= సినిమాతో సెన్సిబుల్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరి నానికి ఒక స్టోరీ చెప్పగా.. ఆల్ మోస్ట్ ఈ సినిమాకు నాని ఓకే చెప్పినట్లు టాక్ వినిపిస్తోంది. స్టోరీపై చర్చలు ఫైనల్ కు చేరాయని, ఈ ప్రాజెక్టుపై నాని అధికారిక నిర్ణయం తీసుకోవడమే తరువాయి అని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. ఇది ఓకే అయితే సుజిత్ సినిమా పూర్తవ్వగానే సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ పై ఈ సినిమా నిర్మాణమయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. మరోవైపు హాయ్ నాన్న ఫేమ్ శౌర్యువ్ తో కూడా మరో సినిమాకోసం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్టులు ఓకే అయితే నెక్సట్ ఇయర్ నాని నుంచి 2-3 సినిమాలు విడుదలయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. కాగా.. వెంకీ ప్రస్తుతం సూర్య సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా 2026 మేలో విడుదల కానుంది.

## శంభాలకు దొరికిన
# సూపర్ ఛాన్స్



క్రిస్మస్ బరిలో స్టార్ హీరోల సినిమాలు లేకపోవడం ఇతర నిర్మాతలకు చాలా ప్లస్ అయ్యింది. అన్నీ మీడియం, చిన్న తరహా మూవీస్ పోటీ పడటం వల్ల మంచి ఆప్షన్ కోసం చూస్తున్న ప్రేక్షకులు ఉన్నవాటిలో డీసెంట్ టాక్ ఉన్నవాటి వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ అడ్వాంటేజ్ శంభాల వాడుకుంటోంది. టీమ్ అధికారికంగా ప్రకటించిన దాని ప్రకారం మొదటి రోజు 3 కోట్ల 30 లక్షల గ్రాస్ వసూలు కావడం చిన్న విషయం కాదు. ఎందుకంటే ఆది సాయికుమార్ మార్కెట్ కోణంలో చూసుకుంటే ఇది పెద్ద మొత్తమే. ప్రమోషన్ల ఫలితం, కంటెంట్ బానే ఉందనే పబ్లిక్ టాక్ కలిసి వచ్చి వసూళ్లు తెస్తున్నాయి. ఛాంపియన్ తో శంభాలని పోల్చడానికి లేదు. రోషన్ మేక మూవీనే ఎక్కువ కలెక్ట్ చేసినప్పటికీ బడ్జెట్, స్కేల్, బ్యానర్ వేల్యూ తదితర అంశాల్లో ఛాంపియన్ చాలా పైన ఉంది. దానికి కూడా టాక్ యునానిమస్ గా రాలేదు. నిజాయితీ ప్రయత్నం, రెగ్యులర్ ఫార్ములా కాకుండా కొత్తగా అనిపించే పీరియాడిక్ డ్రామా లాంటివి ఆడియన్స్ ని ఫుల్ చేస్తున్నాయి. ఎంతవరకు బాక్సాఫీస్ వద్ద నిలబడుతుందనేది సోమవారం డ్రాప్ మీద ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో శంభాలకు రిస్క్ లేదు. బ్రేక్ ఈవెన్, లాభాలు వేగంగా జరిగిపోయేలా ఉన్నాయి. సండే దాకా ఫుల్స్ పెట్టినా చాలు ప్రాఫిట్స్ లోకి వెళ్ళిపోతుంది. మరింత మెరుగైన రిజల్ట్ కోసం శంభాల బృందం మళ్ళీ రంగంలోకి దిగుతోంది. నిన్న ప్రెస్ మీట్ పెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. ఆది సాయికుమార్ స్వయంగా థియేటర్లకు వెళ్లి జనాన్ని కలుసుకోబోతున్నాడు. ఈషా కూడా ఓ మోస్తరు ఓకే అనిపించుకున్నట్టుగా బుకింగ్స్ చెబుతున్నాయి కానీ శంభాలని ఓవర్ టేక్ చేసేంత ఛాన్స్ లేదని ట్రేడ్ రిపోర్ట్.

# కొన్ని పొరపాట్లు ఫలితాన్ని మార్చేస్తాయి



కొన్ని సినిమాలు విడుదలకు ముందు నిర్మాతల్లో ఎక్కడ లేని కాన్ఫిడెన్స్ చూపిస్తాయి. గ్యారెంటీ హిట్టు కొడతామనే నమ్మకాన్ని బయట పెడతాయి. తీరా థియేటర్లోకి వచ్చాక జనాల తీర్పు ఇంకోలా ఉంటుంది. దీంతో షాకవ్వడం ప్రొడ్యూసర్ల వంతవుతుంది. కింగ్డమ్ ఆ కోవలోకే వస్తుంది. షూటింగ్ జరుగుతున్న టైంలో విజయ్ దేవరకొండ కెరీర్ లోనే బెస్ట్ మూవీ అవుతుందని ఫ్యాన్స్ భావించారు. ఒకటి కాదు ఏకంగా రెండు భాగాల స్థాయిలో ఆడుతుందని నిర్మాత అనుకున్నారు. కానీ జరిగింది వేరు. ఏదేదో ఊహించుకున్న ఆడియన్స్ నిరాశ చెందారు. మా ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో దీనికి సంబంధించిన క్లారిటీ నాగవంశీ ఇచ్చారు. కింగ్డమ్ సెకండాఫ్ లో సత్యదేవ్ పాత్ర చనిపోతున్నప్పుడు విజయ్ దేవరకొండ నుంచి ఎలాంటి ప్రతిఘటించే ప్రయత్నం లేకుండా భాగ్యశ్రీ బోర్సే దగ్గర ఉండటం ఇంపాక్ట్ ని దెబ్బ కొట్టింది. ఒకవేళ అలా కాకుండా అనుకోకుండా మత్తులోనో, ప్రమాదంలోనో ఉన్నట్టు చూపిస్తే కన్విన్సింగ్ గా ఉండేదేమో కానీ అలా చేయకుండా కొత్తగా చెప్పాలనే ఉద్దేశంతో స్క్రీన్ ప్లేని రాసుకోవడంతో హీరో ఔచిత్యం దెబ్బ తిని ఆ ఎపిసోడ్ టోటల్ గా మైనస్ అయిపోయింది. ఇలాంటి వాటి గురించి చినబాబుతో పాటు నాగవంశీ మూడు నెలల పాటు దర్శకుడు గౌతమ్ తిన్ననూరిని ఒప్పించే ప్రయత్నం చేశారట కానీ కుదరకపోవడంతో వదిలేశారు. ఇక్కడ అర్థం చేసుకోవాల్సిన పాయింట్ మరొకటి ఉంది. స్క్రిప్ట్ స్టేజిలో ఏదైతే వర్కౌట్ అవుతుందని నమ్ముతామో అది తెరమీద కన్వర్ట్ అయ్యే క్రమంలో అదే అవుట్ పుట్ వస్తుందన్న గ్యారెంటీ లేదు. మాస్ జాతరలో రాజేంద్ర ప్రసాద్ %-% శ్రీలీల మధ్య కామెడీని దర్శకుడు చెబుతున్నప్పుడు బాగా ఎంజాయ్ చేసిన నాగవంశీ రియాలిటీలో జనం దాన్ని ఆదరించకపోవడం చూసి ఆశ్చర్యపోయారు.

# విజయ్ అభిమానులను కంట్రోల్ చేయలేమని..



తమిళ సినిమాలో రజినీకాంత్ ఉండగా ఆయన్ని మించే హీరో ఇంకొకరు రారనే అంతా అనుకున్నారు. కానీ గత కొన్నేళ్లలో సూపర్ స్టార్‌ను మించిన ఇమేజ్, మార్కెట్‌తో విజయ్ కోలీవుడ్ నంబర్ వన్ స్థానాన్ని దాదాపుగా చేజిక్కించుకున్నాడు. జైలర్, కూలీ సినిమాలతో రజినీ భారీ వసూళ్లు రాబట్టినా సరే.. సినిమాల బిజినెస్, ఓపెనింగ్స్ విషయంలో విజయ్ చూపిస్తున్న కన్సిస్టెన్సీ వేరు. ఐతే కెరీర్లో పతాక స్థాయిని అందుకున్న సమయంలోనే సినిమాలకు టాటా చెప్పేసి రాజకీయాల వైపు అడుగులేస్తున్నాడు విజయ్. తన చివరి చిత్రం 'జననాగయన్' ఈ సంక్రాంతికి రిలీజ్ కాబోతోంది. భవిష్యత్తులో మళ్లీ అవకాశాన్ని బట్టి సినిమాలు చేస్తే చేయొచ్చు కానీ.. ప్రస్తుతానికి అదే తన చివరి చిత్రం. చివరగా విజయ్ పాల్గొనే సినిమా ఈవెంట్ కోసం తన ఫ్యాన్స్ ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. కానీ వారికి తీవ్ర నిరాశ కలిగిస్తూ.. చెన్నైలో ఈవెంట్ లేకుండా చేసేశాడు విజయ్. కొన్ని నెలల కిందట కరూర్లో జరిగిన విజయ్ రాజకీయ కార్యక్రమంలో తొక్కిసలాట చోటు చేసుకుని 40 మంది దాకా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విజయ్ చివరి సినిమా ఈవెంట్‌ను చెన్నైలో నిర్వహిస్తే.. అభిమానులను కంట్రోల్ చేయడం కష్టమని భావించారు. ఈ వేడుకను మలేషియాకు తరలించారు. శనివారమే ఈ వేడుకను అక్కడ భారీగా నిర్వమించబోతున్నారు. కరూర్ ఘటన నేపథ్యంలో రాజకీయ ఈవెంట్ల విషయంలో కూడా డిఫెన్స్‌లో పడిపోయి చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాడు విజయ్.

# ఎమ్మెల్యేను కలిసిన అమీన్ పూర్ డిసి



పటాన్‌చేరు (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి అమీన్‌పూర్‌సర్కిల్ డిప్యూటీ కమీషనర్‌గానియమితలైన ప్రదీప్ కుమార్ శనివారం సాయంత్రం పటాన్‌చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఏర్పడిన అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# ఆది శ్రీనివాస్ నాయకత్వమే స్ఫూర్తి - బూత్ స్థాయి బలోపేతమే లక్ష్యం

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు : న్యాత నవీన్**

**- యువత ఐక్యతతోనే ఎన్నికల్లో విజయం**

**- యూత్ కాంగ్రెస్ జిల్లాధ్యక్షులు : డాక్టర్ కౌడగాని వెంకటేష్**

**- చందుర్తిలో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం**




చందుర్తి / వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ కార్యవర్గ సమావేశం యువకార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

**న్యాత నవీన్ మాట్లాడుతూ..**

యువత లేకుండా పార్టీ ముందుకు సాగదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో యూత్ కాంగ్రెస్ కమిటీలను బలోపేతం చేస్తామని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు 'విత్ ఐవైసీ' యాప్‌ను ప్రతి కార్యకర్త వినియోగించాలని సూచించారు.వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వమే తమకు స్ఫూర్తి అని పేర్కొంటూ, నియోజకవర్గ అభివృద్ధికి యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ..**

యువత ఐక్యతతో ముందుకు సాగితే ఎన్నికల్లో విజయం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో చందుర్తి మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొని పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# స్మశాన వాటికలో విద్యుత్ లేక అవస్థలు స్పందించిన సర్పంచ్ అనుముల భాస్కర్

**- నీలోజిపల్లి సర్పంచ్ భాస్కర్ కృషి ఫలితం**

**సెస్ అధికారుల హామీతో ఊరట**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలోని స్మశాన వాటికతో పాటు ఎస్సీ కాలనీలో కరెంట్ పోల్స్ వైర్లు దొంగతనానికి గురయ్యాయి. ఈ ఘటన కారణంగా స్మశాన వాటికలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో హరితహారం కింద నాటిన మొక్కలకు నీరు అందకపోవడం, దహన సంస్కారాల సమయంలో కరెంట్ లేక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ వెంటనే సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సెస్ ఎండీ, చెస్ చైర్మన్‌లను సంప్రదించి కరెంట్ పోల్స్ వైర్లను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. సర్పంచ్ వినతికి సానుకూలంగా స్పందించిన అధికారులు, మూడు రోజులలోపు వైర్లను పునరుద్ధరించి విద్యుత్ సరఫరా తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ అనుముల భాస్కర్ సెస్ చైర్మన్, ఎండీ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా రవితేజ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా పైతర సర్పంచ్ రవితేజ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు శనివారం కొల్చారం మండల పరిధిలో ఏడుపాయలు మండలం సంబంధించిన సర్పంచ్లతో సమావేశం ఏర్పాటు చేశారు అధ్యక్షునిగా రవితేజ రెడ్డి ఉపాధ్యక్షుడిగా దయాకర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అనంతరం టిఆర్ఎస్ నాయకులు మండలంలో గెలుపొందిన ఉప సర్పంచ్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలుగా కృషి చేస్తామని తెలిపారు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు అభివృద్ధ ముందుకు సాగుతామని తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు రవితేజ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికల పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ ఇంద్రసేనారెడ్డి వేమారెడ్డి తో పాటు సర్పంచులు పాల్గొన్నారు.

# డి 83 ఎల్ 6 కెనాల్ శ్రీధర్ బాబుకు కనిపించడం లేదా

**రైతుల నాదుకుంటాన్ని గొప్పలు చెప్పే శ్రీధర్ బాబుకు.**

**ఎల్ 6 కెనాల్ ను బాగు చేయించి రైతులను**

**ఆదుకోవాలని మంత్రికి తెలియదా.**

**డి83, ఎల్ 6 కెనాల్ ను పట్టించుకోని అధికారులు**

**పూడికతీత పనులు చేపట్టి పంట పొలాలను కాపాడాలి**

**ఎస్సారెస్పీ కెనాల్ లో ఉన్న పూడికతీత పనులు చేపట్టాలి**

**యాసంగి పంటకు చెరువులకు నీరు అందించాలి**

**రైతుల పంట పొలాలను ఆదుకోవాలి**









మంథని ( ప్రశ్న న్యూస్) మంథని డివిజన్ కేంద్రంలోని డి83, ఎల్ 6 కెనాల్ ను పట్టించుకొని ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు ఆవేదన చెందుతున్నారు. మంథని మండలంలోని కన్నాల ప్రాజెక్టు కింద పట్టణ శివారులోని బన్నె చెరువు, శీలం సముద్రం, అయ్యగారి చెరువులకు నీరు వచ్చే ఎస్సార్ ఎస్పి డి83 కి అనుసంధానంగా ఉన్న ఎల్ 6 కెనాల్ కాలువ చెత్త చెదారంతో నిండు ఉంది. దీంతో చెరువులకు నీరు వస్తలేనందున పూడికతీత పనులు చేపట్టి చెరువులు నింపి రైతుల పంట పొలాలను కాపాడాలని శనివారం మంథని ఇరిగేషన్ శాఖ అధికారి డిఈ కి మండల, పట్టణ రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ మూడు చెరువుల కింద ప్రతి ఏటా 1800 వందల ఎకరాలు రైతులు వరి పంట పండించి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా చెరువులోకి నీరు వచ్చే ఎస్సారెస్పీ డి83 కి అనుసంధానంగా ఉన్న ఎల్ 6 కెనాల్ కాలువతో నిండి ఉన్న చెత్తా చేదారాన్ని పూడికతీత పనులు చేపట్టకపోవడం వలన ఆ చెరువుల మీద ఆధారపడే రైతులు కేవలం ఒకే పంట సాగు చేస్తున్నారు. నీరు లేకపోవడంతో దీంతో యాసంగి పంట వేయలేకపోతున్నారు. ఈ చెరువులను జీవనాధారంగా చేసుకొని పంట పొలాలను పండించుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎస్సారెస్పీ కెనాల్లో నిండి ఉన్న చెత్తా చెదారన్నీ పూడికతీత పనులను త్వరోగతిగా చెరువులను నింపి వచ్చే యాసంగి పంట వరకైనా నీరు అందించి రైతులను ఆదుకోవాలని డిఈ కి ఇచ్చిన వినతిపత్రంలో రైతులు కోరారు.రైతులు పిల్లి సత్తయ్య, జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు మంథని లక్ష్మణ్, నరెడ్ల బుజ్జయ్య ,ఐలి నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

# కేసీ పుల్లయ్య ట్రస్ట్ సేవలు వెల కట్టలేనివి

**- మంత్రి వివేక్ వెంకట స్వామి**





పంజాగుట్ట(ప్రశ్న న్యూస్) ప్రతి వ్యక్తికి క్రమశిక్షణ ఉండాలని , అప్పుడే అతను జీవితంలో విజయ శిఖరాలను అధిరోహిస్తారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రపంచంలో చాలామంది క్రమశిక్షణతోనే విజయం సాధించారని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లకిడికపూల్ లోని వాసవి భవన్ లో కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ పొంది ఉపాధి, ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ వెంకట స్వామి ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఉపాధి , ఉద్యోగం అవకాశాలను కె సి పుల్లయ్య ఫౌండేషన్ కల్పించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలలు అని ఆ కల ల సాధనకు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకొని, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, వారి కళ్ళల్లో ఆనందం చూడాలని చెప్పారు. కె సీ పుల్లయ్య ఫౌండేషన్ కార్యదర్శి అనిల్ కుమార్ కామిశెట్టి మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలంగాణలో నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా కేసి పుల్లయ్య ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. 2035 నాటికి లక్షా 50 వేల మందికి నైపుణ్య శిక్షణ ఇప్పిచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ ఏడాది 830 మంది విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వగా, ఇందులో 710 మందికి సర్టిఫికెట్లు ప్రధాన చేశామన్నారు. గతంలో శిక్షణ తీసుకున్న వారు అపోలో, కేవస్ బేకర్స్ , మెడ్ ప్లస్ అంటే సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకొని పలు సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును ఆయా కంపెనీల హెచ్ఆర్ లు ప్రశంసిస్తున్నారని పేర్కొన్నారు.ట్రస్టీ , సిఈఓ డాక్టర్ సుధారాణి చల్ల , ఫౌండేషన్ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు , నిరుద్యోగ యువతకు స్కిల్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్య, ఆరోగ్యం, అనగారిన సామాజిక వర్గాల అభివృద్ధికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 250 మంది హెచ్ఐవి బాధిత విద్యార్థులను దత్తత తీసుకొని, వారికి పౌష్టికి హారం అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్లల్లో కారం చల్లి.. వ్యక్తి దారుణ హత్య

కోరుట్ల, : జగిత్యాల: కళ్లల్లో కారం చల్లి కర్రలతో కొట్టి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు కొందరు దుండగులు. పెద్దపల్లి జిల్లా తురకల మద్దికుంట గ్రామానికి చెందిన మహేందర్ లక్ష్మీపూర్‌లో ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఆమె తన కుటుంబసభ్యులతో కలిసి మహేందర్‌ను హతమార్చినట్లు తెలుస్తోంది. నిందితులంతా పోలీసులకు లొంగిపోయినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతుల ఆదాయం పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యం

ధర్మపురి, : రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక రంగ అభివద్ధికి పెద్దపీట వేస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం నక్కలపేటలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో నట్టల నివారణకు ప్రభుత్వం రూ.4,43,70,974 ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు తగ్గి జీవాల మరణాలు అదుపులో ఉంటాయన్నారు. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో పశుపోషకుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

# కుష్ఠు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

రామగుండం, : శంకరపట్నం: గ్రామాల్లో కుష్ఠు వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలని జిల్లా అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ అన్నారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం కేశవపట్నంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. గ్రామాల్లో వ్యాధిగ్రస్థులను గుర్తించే విధానంపై వైద్యాధికారి శ్రావణ్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేశవపట్నం గ్రామంలో ఇంటింటా ఈ వ్యాధి లక్షణాలపై సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఆమె వెంట సీహెచ్‌వో భాస్కర్, పర్యవేక్షకుడు అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సిఐ

పినపాక, : మణుగూరు పట్టణంలో ప్రధాన రహదారిపై లారీలను అడ్డదిడ్డంగా నిలిపివేసి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ నాగబాబు హెచ్చరించారు. శనివారం ఆయన సిబ్బందితో కలిసి రోడ్డుపై తనిఖీలు నిర్వహించి, అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చలాన్లు విధించారు. పాదచారులు, ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

# బలరామావతారంలో ముస్తాబైన రామయ్య

భద్రాచలం, : భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ అధ్యయనోత్సవాలలో భాగంగా, శనివారం బలరామావతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. బలరామావతార రూపంలో ఉన్న రామయ్య ఆలయ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు భక్తులకు కన్నుల పండువగా సాగుతున్నాయి.

# చేప పిల్లలు పంపిణి



ఇల్లందు, మణుగూరు మండలం పరిధిలోని 50 చెరువులకు సంబంధించిన సొసైటీ సభ్యులకు ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై చేప పిల్లలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించి, చేప పిల్లలను అందజేశారు. ప్రభుత్వ పథకాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారులు, సూపర్వైజర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిర్మాణం నాసిరకం..

# పనుల్లో అలసత్వం

**- ప్రజల ప్రాణాలతో చెలగాటం - క్వాలిటీ కంట్రోల్ టెస్టులు చేయడం లేదా.?**
**- ప్రజా ప్రతినిధుల సూచనలు తుంగలో తొక్కిన కాంట్రాక్టర్**
**- క్వాలిటీ కంట్రోల్ పరీక్షలలో నాణ్యతలేకున్న బిల్లులు చెల్లిస్తున్నారా.?**




పటాన్‌చేరు(ప్రశ్న న్యూస్) పటాన్‌చేరు జాతీయ రహదారి మూడు పరుసుల రోడ్డు నిర్మాణం నాసిరకంగా అలసత్వంగా కొనసాగుతుందని ఎం డి ఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ అన్నారు.పటాన్‌చేరు పట్టణ పరిధిలో మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి మూడు వరుసల రోడ్డు విస్తరణ పనులు ఆర్ కె సి ఇన్ఫ్రా బిల్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నిర్వహిస్తుందని కాంట్రాక్టరుకు గతంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు , ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన సూచనలు, హెచ్చరికలను అసలు లెక్క చేయకుండా మళ్లీ అదే అలసత్వంతో నాసిరకంగా పనులు కొనసాగిస్తున్నాడని ఆరోపించారు. శ్రీరామ్ నగర్ కాలనీ సమీపంలో రహదారి పక్కన వర్షపు నీటి పారుదల కోసం నిర్మించిన కాలువపై వేసిన స్లాబు పలుచగా ఉండడంతో చిన్న వాహనం వెళ్లగానే కూలిపోవడం జరిగిందని ఇదే కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి పని తీరుకు ప్రత్యక్ష ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది కేవలం నిర్మాణ లోపమే కాకుండా, ప్రజల ప్రాణాలకు నేరుగా ముప్పు కలిగించే ప్రమాదకర పరిస్థితి అని తెలిపారు. భారత జాతీయ రహదారి అథారిటీ నిబంధనల ప్రకారం డ్రైనేజ్ స్లాబులు నిర్దిష్ట లోడ్ కెపాసిటీతో తగిన మందం, నాణ్యత ప్రమాణాలతో సాంకేతిక తనిఖీల అనంతరం నిర్మించాల్సి ఉండగా నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ పనులు చేయడం అత్యంత ఆందోళనకరమని మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు. ఈ ఘటనను గమనించిన స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు. నాసిరకంగా నిర్మాణ పనులు కొనసాగితే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని వెంటనే లోపాలను సరిదిద్దకపోతే ప్రజా వ్యతిరేకత తప్పదని అవసరమైతే పనులు నిలిపివేసి పట్టణ ప్రజలమంతా కలిసి ధర్నా కార్యక్రమాలు చేపడతామని స్పష్టమైన హెచ్చరికలు చేశారు. ఇంత నాసిరకంగా జరుగుతున్న పనులపై క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు నిర్వహించడం లేదా.? క్వాలిటీ కంట్రోల్ పరీక్షలలో క్వాలిటీ లేకపోయినా ఎలా బిల్లులు చెల్లిస్తున్నారని క్వాలిటీ కంట్రోల్ అధికారులు సైతం లంచాలు తీసుకొని క్వాలిటీ పరీక్షలకు ఓకే చేస్తున్నారా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి వంటి అత్యంత కీలక మౌలిక వసతుల నిర్మాణంలో కాంట్రాక్టర్ అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నాణ్యత ప్రమాణాలు పాటించే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని మాద్రి పృథ్వీరాజ్ స్పష్టం చేశారు.

# రెండు తెలుగు రాష్ట్రాలను

# గజగజ వణికిస్తున్న చలిపులి

**పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు**
**చలిమంట చుట్టూ కూర్చున్నప్పుడు జాగ్రత్త**

**(దుర్గం విజయ్ బాబు ప్రశ్న న్యూస్ బ్యూరో)**






ఆంధ్ర, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగిపోతుండడంతో బయటికి రావాలంటేనే ప్రజలు గజ గజా వణుకుతున్నారు. శీతాకాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా పట్టణాల్లో ఉపసమనం పొందేందుకు చలిమంటలు కాగుతుంటారు. చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోవడం సాధారణమే కానీ, ఈసారి వాతావరణం మరింత మారినట్టు కనిపిస్తుంది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగైదు డిగ్రీలు తక్కువగా నమోదవుతుండడంతో చలి తీవ్రత మరింత పెరుగుతోంది. ఉదయం పూట పొగమంచు దట్టంగా కమ్ముకుంటుండగా, సాయంత్రం ఐదు గంటల నుంచే చలి ప్రభావం తీవ్రంగా ఉంటోంది. చలి తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి ప్రజలు చలి మంటలు వేసుకుంటున్నారు.

## నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలకే ప్రమాదం..

చలిమంటల వద్ద చిన్నారులు, వృద్ధులు మహిళలు చుట్టూ కూర్చుంటారు ఈ సమయంలో వస్త్రాలకు అంటుకునే అవకాశం ఉంది. నిర్లక్ష్యంగా వేసిన మంటలు చుట్టుపక్కల గడ్డివాములకు వ్యాపించి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉంది.

## ప్లాస్టిక్ వ్యర్థాలు కాల్చడంతో తీవ్ర సమస్యలు..

చలిమంట కోసం ప్లాస్టిక్, టైర్లు కవర్లు వ్యర్థ పదార్థాలు కాల్చడంతో అనేక విష వాయువులు విడుదలవుతాయి. పర్యావరణపరంగా చూస్తే చలి మంటలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయి. ప్లాస్టిక్ చెత్త వంటి పదార్థాలు కాల్చకూడదు. ఇళ్లకు దూరంగా మంటలను వేసుకోవాలి. చలిమంటను పూర్తిగా ఆర్పిన తర్వాతే అక్కడి నుండి వెళ్లాలి. సురక్షిత వస్త్రాలు ధరించాలి. చలి మంటల దగ్గర్లో నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు ఆర్పేందుకు సహాయపడతాయి.

## సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు..

రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగు నుంచి ఐదు రోజులు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్, కొమురం భీం, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

కాగా అనేక జిల్లాల్లో సింగిల్ డిజిట్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, ఈ పరిస్థితి డిసెంబర్ 31 వరకు మాత్రమే కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగి చలి తగ్గుముఖం పడుతుందని తెలిపింది. అలానే జనవరి ప్రారంభంలో సాధారణ ఉష్ణోగ్రతలు ఉండి సంక్రాంతి సమయంలో మళ్లీ చలి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగిపోతుండడంతో ప్రజలు బయటికి రావాలంటేనే భయపడుతున్నారు. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోవడం సాధారణమే కానీ.. ఈసారి వాతావరణం మరింత భిన్నంగా మారినట్టు కనిపిస్తుంది. ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగైదు డిగ్రీలు తక్కువగా నమోదవుతుండడంతో చలి తీవ్రత మరింత పెరుగుతోంది. ఉదయం పూట పొగమంచు దట్టంగా కమ్ముకుంటుండగా.. సాయంత్రం ఆరు గంటల నుంచే చలి ప్రభావం తీవ్రంగా ఉంటోంది. చలి తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి గిరిజనులు చలి మంటలు వేసుకుంటున్నారు.

ఈ పరిస్థితి డిసెంబర్ 31 వరకు మాత్రమే కొనసాగుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగి చలి తగ్గుముఖం పడుతుందని తెలిపింది. అలానే జనవరి ప్రారంభంలో సాధారణ ఉష్ణోగ్రతలు ఉండి సంక్రాంతి సమయంలో మళ్లీ చలి పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు..

వైద్యులు ఆస్తమా, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బయటకు వెళ్లకపోవడమే ఉత్తమమని వారు చెబుతున్నారు. అత్యవసరమైన పరిస్థితుల్లో మాత్రమే బయటికి రావాలని వెల్లడించారు. ఆంధ్రలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ముఖ్యంగా ఏజెన్సీలో చలి తీవ్రత మరింత పెరుగుతోంది. దట్టంగా పొగమంచు అలుముకోవడంతో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. శనివారం మినుములూరు 5, అరకులో 5, అరకు 7, పాడేరు 7 డిగ్రీల చొప్పున అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. మరో 3 రోజులు చలి గాలుల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని, చిన్నారులు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య అధికారులు తెలిపారు.

# 'దండోరా' సినిమాపై

# మంత్రి కోమటిరెడ్డి స్పందన

**- సినిమా తనను ఎంతో ఆకట్టుకుందన్న మంత్రి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) శివాజీ, నవదీప్, నందు, బింధు మాధవి కీలక పాత్రల్లో నటించిన సినిమా 'దండోరా' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందే, సామాజిక అంశాలపై ఆధారపడిన కథతో ఆసక్తిని రేపిన ఈ సినిమా... విడుదలైన తర్వాత కూడా అదే స్థాయిలో పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా గ్రామీణ నేపథ్యం, సహజమైన పాత్రలు, భావోద్వేగాలను తాకే కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. థియేటర్లలో స్పందన పెరుగుతున్న కొద్దీ, రోజురోజుకూ ఈ సినిమా ప్రదర్శితమవుతున్న స్క్రీన్ల సంఖ్య కూడా పెరుగుతోంది. మొదటి షో నుంచే మంచి వసూళ్లు రాబడుతూ దూసుకెళుతోంది.ఇదిలా ఉండగా, తాజాగా తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని వీక్షించారు. సినిమా చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. తెలంగాణ మట్టిలో పుట్టిన కథగా 'దండోరా' తనను ఎంతో ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ జీవనశైలిని, ఇక్కడి మనుషుల మధ్య ఉన్న సూక్ష్మమైన సంబంధాలను చాలా సహజంగా చూపించారని ప్రశంసించారు. మన చుట్టూ జరుగుతున్నా, చాలాసార్లు పట్టించుకోని ఒక సామాజిక సమస్యను ఈ సినిమా సున్నితంగా ప్రశ్నిస్తుందని, ప్రేక్షకులను ఆలోచించేలా చేస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. వినోదంతో పాటు విలువైన సందేశాన్ని అందించడంలో 'దండోరా' పూర్తిగా విజయవంతమైందని అన్నారు. 'బలగం' సినిమా తర్వాత అదే స్థాయిలో హృదయాన్ని తాకిన చిత్రంగా 'దండోరా'ను కోమటిరెడ్డి అభివర్ణించారు. ఈ సినిమా ద్వారా తెలంగాణ సంస్కృతి, భావోద్వేగాలు మరోసారి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాయని పేర్కొన్నారు. మంచి సందేశంతో కూడిన సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన 'దండోరా' టీమ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ జర్నలిస్ట్ జేఏసీ కో కన్వీనర్ గా

# సత్యం గౌడ్ నియామకం

**జర్నలిస్టుల సమస్యలపై ఇక పోరాటాలు షురూ**



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ జర్నలిస్ట్ జెఎసి కమిటీలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యం గౌడ్ కో కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సత్యం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే అన్ని జర్నలిస్టు సంఘాలు కలిసి ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు లేకపోవడం బాధాకరమన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఆందోళనతో పాటు ప్రజా ప్రతినిధుల వార్తలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. గత టిఆర్ఎస్ పాలకులు జర్నలిస్టులను చులకనగా చూడడంతో పాటు వాళ్లపై అనేక అక్రమ కేసులు పెట్టారని జర్నలిస్టులకు వ్యతిరేకంగా వ్యవహరించిన గత ముఖ్యమంత్రి కెసిఆర్ పద్ధతిని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్నారని ఇంకా మూడు సంవత్సరాల తర్వాత రేవంత్ రెడ్డి కూడా మాజీ ముఖ్యమంత్రి కాక తప్పదని హెచ్చరించారు.

# మోడీ సభలో

# సమోసాల కొట్లాట



లక్నో (ప్రశ్న న్యూస్) మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏర్పాటు చేసిన కార్యక్రమం అనూహ్య ఘటనకు వేదికైంది. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని ప్రసంగిస్తున్న సమయంలోనే సభకు హాజరైన కొందరి మధ్య సమోసాల కోసం తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.లక్నోలో వాజ్‌పేయి స్మారక చిహ్నాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ బహిరంగ సభలో ప్రసంగించారు. అదే సమయంలో సభ ప్రాంగణంలో సమోసాల పంపిణీ విషయంలో వివాదం చెలరేగింది. సమోసాలు కొందరికి అందకపోవడంతో మాటామాటా పెరిగి అది కాస్తా కొట్లాటకు దారితీసింది.సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న వీడియో ప్రకారం ముగ్గురు వ్యక్తులు కలిసి ఒకరిపై పిడిగుద్దులు, తన్నులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో బాధితుడు కుర్చీల వరుసలపై పడిపోయాడు. ప్రధాని ప్రసంగం నేపథ్యంగా వినిపిస్తుండగానే ఈ ఘర్షణ జరగడం గమనార్హం.ఈ ఘటనపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "రాజకీయాల కన్నా సమోసాలే ముఖ్యం" అంటూ కొందరు కామెంట్ చేయగా, మరికొందరు "వన్ నేషన్, వన్ సమోసా" అనే హ్యాష్‌ట్యాగ్‌తో సెటైర్లు వేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588